# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ప్రముఖులు

సూర్య మల్యాల



(వివరాలు 2లో)

కరీంనగర్
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శనివారం 09 మార్చి 2024 11పేజీలు



# రాజన్న క్షేత్రం భక్త జన సంద్రం

- ఘనంగా మహా శివరాత్రి వేడుకలు
- ఆలయంలో ప్రాంగణంలో జాగారాల జోరు
- ఆకట్టుకున్న శివార్చన
- దర్శించుకున్న ప్రముఖులు

సూర్య, వేములవాడ

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ జనజాతరగా మారింది. శనివారం దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీరాజరాజేశ్వర స్వామివారి సన్నిధిలో భక్తులతో పోటెత్తింది. ఆలయ పరిసరాలు, గుడిచెరువు, జాతరగ్రౌండ్ రెండ్రోజులుగా భక్తుల బసతో నిండిపోయింది. ఆధ్మాత్మిక పట్టణమైన వేములవాడలో నిర్వహించిన జాతరకు లక్షలాదిగా భక్తులు తరలి వచ్చారు. పట్టణంలోని ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుకాణ సముదాయలుభక్తుల కొనుగోళ్లతో సందడిగా మారింది. జాతరకు వచ్చిన భక్తులు జాత్రాగ్రౌండ్, పట్టణవీధుల్లో కలియ తిరిగుతూ ఆధ్యాత్మికతలో మునిగి తేలారు. పట్టణంలోని (మిగతా 2లో)





# పండగ పూట విషాదం

- తాట్లవాయి గ్రామంలో యువకుడు దారుణహత్య
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి.

సూర్య,రాయికల్



రాయికల్ మండలం తాట్లవాయి గ్రామానికి చెందిన నాగెల్లి సురేష్(24) అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు తల పై బలమైన ఆయుధంతో దాడి చేసి హత్య చేసి, వ్యవసాయ బావిలో పడవేసినట్లు రాయికల్ ఎస్సై అజయ్ గౌడ్ తెలిపారు.మృతుని తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.కాగా సంఘటనా స్థలాన్ని జగిత్యాల డీఎస్పీ రఘు చందర్,రూరల్ సిఐ ఆరిఫ్ అలీ ఖాన్ పరిశీలించారు.డాగ్ స్క్వాడ్ బృందంతో నేర స్థలం పరిశీలించారు. మృతుని మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసు అధికారులు తెలిపారు.కాగ పండుగ పూట యువకుడు దారుణ హత్య సంఘటన గ్రామంలో వెలుగు చూడడంతో, గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతూ,గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# డాటా ఎంట్రీలో లోపాలు

## లబ్ధిదారుల ఇబ్బందులు

- ప్రజా పాలన పథకాలు అందక పరేషాన్ అవుతున్న అర్హులు
- దరఖాస్తు చేసుకున్నప్పటికి వెబ్సైట్లో చూపని వైనం
- స్కీంలను ఎడిట్ చేసేందుకు ఆప్షన్ లేదంటున్న అధికారులు
- మునిసిపల్ కౌంటర్‌కు పోటేత్తుతున్న దరఖాస్తుదారులు

సూర్య రాజన్న సిరిసిల్ల




కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా తీసుకున్న అప్లికేషన్ల ఆన్లైన్ డాటా ఎంట్రీ లోపబోయిష్టంగా తయారైంది. దరఖాస్తుదారులు ప్రభుత్వం సూచించిన ఆరు పథకాలకు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఆన్లైన్‌లో కనిపించడం లేదు. దీంతో అర్హులైన వారికి కూడా ఆరు గ్యారెంటీలు అందడం లేదు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ తమకు ఎందుకు (మిగతా 2లో)

# రాజన్నక్షేత్రం.. భక్త జన సంద్రం

(మొదటి పేజి తరువాయి)

ఎలాంటి వాహనాలను అనుమతించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. జాతర సందర్భంగా రాజన్నను దర్శించుకున్న భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు సేవచేసుకున్నారు. వాసవి సేవ సమితి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు అన్నదానం నిర్వహించారు. సత్యసాయిస్వచ్ఛందసంస్థలు, కంపెనీలు భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు, నీళ్లప్యాకెట్లు అందించారు. పలువురు భక్తులు ఉచితంగాఅన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని సేవ చేశారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ నిరంతరం పర్యవేక్షించారు.

**ఆకట్టుకున్న శివభక్తుల ర్యాలీ**

శివదీక్షాపరులు మాలవిరమణ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీగా తరలివచ్చారు. వీరి రాక సందర్భంగా పట్టణవీధులు ఆధ్యాత్మికశోభను సంతరించుకుంది. శివనామస్మరణలు... భక్తిగీతాల పనలతో వీధులు మారుమ్రోగాయి. ఈసందర్భంగా పలువురు శివభక్తులు శివుడి వేషాదరణలో ఆకట్టుకున్నారు. చేతిలో త్రిశూలం, డమరుకంతో నృత్యాలుచేశారు. గర్భగుడిలో స్వామివారిని ప్రత్యేక స్పర్శదర్శనం ద్వారా దీక్షవిరమించారు. శివదీక్షపరులు ఆలయానికిచేరుకోవడంతో సాధారణ భక్తుల దర్శనాలు నిలిపివేశారు. రాజన్న ఆలయ అనుబంధ దేవాలయాలైన బద్దిపోచమ్మ, శ్రీభీమేశ్వరాలయాలతో పాటు నగరేశ్వర, కేదారేశ్వరాలయాల్లో భక్తులరద్దీ నెలకొంది. రాజన్న ఆలయంలో దర్శించుకున్నభక్తులు బద్దిపోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించుకుని పూజలు నిర్వహించారు. అనుబంధ దేవాలయాల్లోఆలయ యాంత్రాంగం సౌఖర్యాలను కల్పించారు.

**కోలాహలంగా పట్టణ వీధులు**

రాజన్న సన్నిధిలో మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ పట్టణం జనసంద్రంగా మారింది. పట్టణానికి పలుప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరళివచ్చారు. కోరుట్ల బస్టాండ్ నుంచి ప్రధానదారితో పాటు ప్రధానబస్టాండ్నుంచి పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి రావడంతో పట్టణంలోని వీధులన్నీ సంద్రంగా మారాయి. జాత్రాగ్రౌండ్, గుడిచెరువు, జగిత్యాల బస్టాండ్ ప్రాంతాల్లో భక్తులు పోటెత్తారు. జాతర ప్రాంతాల్లో అమర్చిన సిసికెమారాల పుటేజ్లను ఆలయ ఓపెన్ స్లాబ్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించారు. సాయంత్రం ఆలయంలో స్వామివారి కల్యాణ మండపంలో మహాలింగార్చన జరిగింది. రాత్రి లింగోద్భవ సమయంలో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకముల ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భక్తిశ్రద్ధలతో జాగారాలు.. అలరించిన శివార్చన**

మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో భక్తులుజాగారాలు ప్రారంభించారు. శివరాత్రి రోజున నిష్ఠతో ఉపవాస దీక్ష చేస్తే పుణ్యఫలం వస్తుందని భక్తుల ప్రగాఢనమ్మకం. రాజన్న ఆలయంలో శివుని చెంత దూపదీపాలు, నైవేద్యాలతో జాగారాలు చేయడం అనవాయితీ. పరమేశ్వరుడికిఅత్యంత ప్రీతికరమైన ఉపవాస జాగారాలను భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించారు. ఆలయ ఆవరణలోని గుడిచెరువులోప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేదిక ముందు భక్తులు. జాగారాలు చేశారు. ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన భక్తులుగోగుపూలు, కందగడ్డలతో వారు బస చేసేనచోటనే.. జ్యోతులు వెలిగించుకుని జాగారాలు చేశారు. తెల్లవారుజాము వరకు శివార్చన నిర్వహించారు.

**దర్శించుకున్న ప్రముఖులు**

హైకోర్టు జడ్జి కె సురేందర్ కుటుంబ సభ్యులతో ఆలయానికి రాగా, ఈఓ కృష్ణ ప్రసాద్, ఏఈఓ హరికిషన్, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హైకోర్టు జడ్జితోపాటు రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్జి ప్రేమలత, సబ్ జడ్జి రవీందర్, జూనియర్ సివిల్ జడ్జిలు ప్రవీణ్, జ్యోతిర్మయి, సుజన వారి కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకోగా, వారిని ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మరో కార్యక్రమంలో స్వామివారిని కరీంనగర్ ఎం ఎల్ ఏ గంగుల కమలాకర్, జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ తదితరులు దర్శించుకున్నారు.

# సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంకు జాతీయ స్థాయి అవార్డు

**- అత్యల్ప నీటి వినియోగంకు... - అభినందించిన సీఅండ్ఎండీ, ఈఅండ్ఎం డైరెక్టర్**

సూర్య, సెంటినరీ కాలనీ

మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం జాతీయ స్థాయిలో నీటి వినియోగ సామర్థ్యంలో అత్యుత్తమ యూనిట్ గా అరుదైన అవార్డును అందుకుంది. ప్రతిష్టాత్మక కౌన్సిల్ ఆఫ్ ఎన్విరో ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి న్యూఢిల్లీలో జరిగిన ద్వితీయ జాతీయ స్థాయి అత్యుత్తమ థర్మల్ ప్లాంట్ల బహుమతి ప్రదానోత్సవ వేడుకలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బెస్ట్ నేషనల్ వాటర్ ఎఫిషియంట్ యూనిట్ అవార్డును అతిథులు అందజేశారు. జాతీయ స్థాయిలో 500 మెగావాట్ల పై బడిన సామర్థ్యం గల సుమారు 150 ప్రభుత్వ, ప్రైవేటు రంగ విద్యుత్ కేంద్రాలలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఈ అవార్డును సాధించడం పట్ల సంస్థ చైర్మన్ మరియు ఎండి నేనావత్ బలరాం, డైరెక్టర్ (ఈఅండ్ఎం)డి. సత్యనారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు. సాధారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఒక గంటలో ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పాదనకు గరిష్ఠంగా మూడు ఘనపు మీటర్ల నీటిని వినియోగించడాన్ని ఒక ప్రామాణికంగా సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వారు సూచిస్తుంటారు. సాధారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఈ ప్రమాణాన్ని దాటే నీటి వినియోగం ఉంటూ ఉంటుంది. అయితే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం తాను తీసుకున్న ప్రత్యేక చర్యలు, వినియోగిస్తున్న సాంకేతికత వలన ఒక గంటలో మెగావాట్ విద్యుత్ ఉత్పాదనకు నిర్దేశించిన ప్రమాణాల కన్నా తక్కువగా అనగా 2.8 ఘనపు మీటర్ల నీటిని మాత్రమే



వినియోగిస్తోంది. దీంతో ఈ అవార్డును జాతీయ స్థాయిలో దక్కించుకుంది. గతంలో కూడా ఈ తరహా అవార్డులను ఇదే ప్లాంట్ పలుమార్లు అందుకుంది.

**ప్రత్యేక శ్రద్ధ- ఆధునిక సాంకేతికతతో గుర్తింపు :-**

విద్యుత్ ఉత్పాదనకు అతి తక్కువ నీటిని వినియోగించుకోవడం కోసం సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ముఖ్యంగా హైడ్రోబిన్ సిస్టం వినియోగించడం వల్ల నీటి వినియోగం తక్కువగా ఉంటుంది. అలాగే జీరో లిక్విడ్ డిస్చార్జి (జెడ్.ఎల్.డి) వ్యవస్థలను కూడా నిర్వహించడం వల్ల ప్లాంట్ లో వివిధ విభాగాల నుంచి బయటకు విడుదలవుతున్న అపరిశుభ్ర నీటిని సైతం పూర్తి స్థాయిలో శుద్ధి చేస్తున్నారు. తిరిగి వినియోగిస్తున్నారు. అలాగే ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే ఫ్లై యాష్ ను ఎప్పటికప్పుడు బయటకు రవాణా చేస్తూ ఉండటం వల్ల ఈ ప్రక్రియకు వాడాల్సిన నీటిని కూడా పొదుపు చేయగలుగుతున్నారు. నిరంతరాయంగా నీటి నాణ్యత మరియు వినియోగం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలోనే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం "బెస్ట్ వాటర్ ఎఫిషియంట్ ప్లాంట్" గా ఎంపికైంది. ఈ అవార్డును సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం తరఫున అధికారులు కె.చంద్రలింగం, ఎల్. జె. వి సుబ్బారావు , ఐఆర్ఈడి మాజీ డైరెక్టర్ నుంచి అందుకున్నారు.

**పర్యావరణ చర్యలకు అనేక అవార్డులు:-**

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో యాజమాన్యం తీసుకుంటున్న అనేక పర్యావరణహిత చర్యలకు ఇప్పటికే పలు జాతీయ స్థాయి అవార్డులను ఈ కేంద్రం అందుకుంది. నూటికి నూరు శాతం ఫ్లై యాష్ ను సద్వినియోగం చేస్తున్నందుకు గాను దక్షిణ భారత స్థాయిలో అత్యుత్తమ ప్లాంట్ గా మిషన్ ఎనర్జీ ఫౌండేషన్ వారి ద్వారా గోవాలో గత నెలలో జరిగిన ఒక కార్యక్రమంలో అవార్డు ను అందుకుంది. ఈ ప్లాంట్ ప్రారంభించినప్పటి నుంచి ప్రతి ఏడాది అత్యుత్తమ ఫ్లై యాష్ వినియోగం అవార్డులు కూడా అందుకుంటూ వస్తుంది. ఇదిలా ఉంటే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నూరు శాతం పర్యావరణహిత ప్లాంట్ గా రూపుదిద్దడం కోసం సుమారు 696 కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లూ గ్యాస్ డీ సల్ఫరైజేషన్ (ఎఫ్.డి.జి) అనే వ్యవస్థను కూడా సింగరేణి సంస్థ ఏర్పాటు చేస్తోంది. త్వరలో నిర్మాణం పూర్తి కావస్తోంది . ఇటువంటి భారీ నిర్మాణాన్ని చేపట్టిన తొలి ప్రభుత్వ సంస్థ గా సింగరేణి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందనుంది.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ప్రముఖులు

సూర్య మల్యాల

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని శుక్రవారం వేములవాడ సబ్ కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ రవీందర్ దర్శించుకున్నారు అలాగే బాహుబలి సినీ డైరెక్టర్ రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ స్వామివారిని దర్శించుకున్నారు వారికి ఆలయ అధికారులు అర్చకులు ప్రత్యేక స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ సునీల్ కుమార్ ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# డాటా ఎంట్రీలో లోపాలు - లబ్ధిదారుల ఇబ్బందులు

(మొదటి పేజి తరువాయి)



పథకాలు వర్తించడం లేదో తెలియక ప్రజలు పరేషాన్ అవుతున్నారు. ఆరు గ్యారెంటీలలో భాగంగా గత నెల 28 నుండి గృహ జ్యోతి పథకంలో భాగంగా అర్హులైన వారికి 200 యూనిట్ల ఉచిత కరెంటు అం దించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకంలో భాగంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులందరికీ 200 యూనిట్ల లోపు విద్యుత్ ఉచితంగా లభించనుంది. అందులో భాగంగా సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ పరిధిలో ఈనెల మూడవ తేదీ నుండి గృహ జ్యోతి బిల్లులను సెస్ సంస్థ సిబ్బంది అందిస్తున్నారు. కానీ చాలామంది అర్హులకు కూడా గృహజ్యోతి పథకంలో భాగంగా ఉచిత విద్యుత్ అందడం లేదు. దీంతో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి 100 యూనిట్ల లోపే విద్యుత్ వినియోగించినప్పటికి ఎందుకు జీరో బిల్లు రాలేదో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

**- డాటా ఎంట్రీ లోపాలే కారణం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలనుంచి తీసుకున్న ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ ఎంట్రీలో లోపాలే ప్రస్తుత ప్రజల ఇబ్బందులకు కారణం అని తెలుస్తోంది. ప్రజలు తాము అర్హత ఉన్న పథకాలకు దరఖాస్తు చేసినప్పటికీ డాటా ఎంట్రీ లో పొరపాట్లు చోటు చేసుకున్నాయి. అతి తక్కువ సమయంలో డాటా ఎంట్రీ చేయడమే పొరపాట్లకు కారణమని వాదనలు వినిపిస్తున్నాయి. చాలా దరఖాస్తుల్లో ఆధార్ కార్డుతో పాటు లబ్ధిదారుల వివరాలు తప్పుగా నమోదయ్యాయి. దరఖాస్తుదారులు ఆరోగ్యారెంటీలలో అప్లై చేసుకున్న పథకాలను కూడా డాటా ఎంట్రీలో నమోదు చేయలేదు. దీంతో అర్హులైనప్పటికీ పథకాల ప్రయోజనాలను పొందలేకపోతున్నారు.

-మున్సిపల్ కు పోటెత్తిన దరఖాస్తుదారులు

ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియలో దొర్లిన తప్పులను సరి చేసేందుకు సిరిసిల్ల మున్సిపాలిటీలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్ కు గృహజ్యోతి పథకంలో లబ్ధి చేకూరని దరఖాస్తుదారులు పెద్ద సంఖ్యలు పోటెత్తుతున్నారు. కౌంటర్లలో పరిశీలిస్తే దరఖాస్తుదారులు జత చేసిన వివరాలను డాటా ఎంట్రీ లో తప్పుగా నమోదు చేసినట్లు బయటపడుతోంది. దీంతో తమ వివరాలను సరిచేసుకునేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు మునిసిపల్ కౌంటర్లకు తరలివస్తున్నారు.

-స్కీం ఎడిట్ చేసేందుకు లేని ఆప్షన్

ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ ఎంట్రీలో దొర్లిన తప్పులను సరి చేసేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లలో స్కీం ఎడిట్ చేసేందుకు ఆప్షన్ లేదని అధికారులు చెబుతున్నారు. లబ్ధిదారుల వ్యక్తిగత వివరాలు తప్పుగా నమోదు అయితే సరిచేసి అవకాశం మాత్రమే ప్రస్తుతం ఉందని వారు వెల్లడించారు. స్కీంను ఎడిట్ చేసే అవకాశం లేదన్నారు. చాలామంది లబ్ధిదారులు తమ దరఖాస్తులలో గృహలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకున్నట్టు ప్రజా పాలన దరఖాస్తు రిసిప్ట్ లో ఉన్నప్పటికీ, ఆన్లైన్ లో మాత్రం గృహ జ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకున్నట్టు నమోదు కాలేదు. అయితే ఈ తప్పును సరి చేసేందుకు మాత్రం ప్రస్తుతం ఆప్షన్ ఇవ్వలేదని అధికారులు తెలిపారు. దీంతో ఏం చేయాలో తెలియక లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి ఆన్లైన్ డాటా ఎంట్రీ లో దొర్లిన తప్పులను సరి చేసేందుకు పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కుటుంబ ప్రోత్సాహంతోనే మహిళల రాణింపు

**- కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్**

సూర్య కాల్వ శ్రీరాంపూర్



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే కుటుంబ ప్రోత్సాహం ఉండాలని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని మంగపేట గ్రామపంచాయతీ ఆవరణలో అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, గ్రామపంచాయతీ మహిళా సిబ్బందికి ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు మగవారికి దీటుగా క్రీడలు రాజకీయాలు వ్యాపారాలు ఉద్యోగాలతో పాటు అంతరిక్ష ప్రయోగాల్లోనూ రాణిస్తున్నారన్నారు మహిళలు అడుగడుగునా అవరోధాలు అధిగమిస్తూ పురోగతిన అందుకుంటున్నారని పురుషులతో సమానంగా పోటీపడి సంపాదిస్తున్నారన్నారు. మహిళలను గౌరవించడం మన బాధ్యతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్ తో పాటు మాజీ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# కన్నుల పండువగా మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం

## - శివపార్వతులకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

**సూర్య - మానకొండూర్ :**

అంగరంగవైభవంగా శైవక్షేత్రాల్లో శుక్రవారం శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాల యంలో ప్రత్యేక పూజలు, శివపార్వతుల కల్యాణం వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ భక్తులు నిర్వహించారు. మం డలంలోని ,మానకొండూర్, ఈదుల్లగట్టెపల్లి, గంగిపల్లి, కొండపల్కల, లింగాపూర్, గ్రామాలతో పాటు పలు గ్రామాలలో భక్తులు వేకువజామునే దేవాలయాలకు చేరుకొని, ఉపవాస దీక్షలు చేపట్టి, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించారు. మానకొండూర్,ఈదుల్లగట్టెపల్లి, గంగిపల్లి గ్రామలోని శ్రీ ఏదు గుట్ట మల్లిఖార్జున స్వామి ఆలయం లో జరిగిన శివ పార్వతి కల్యాణానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ను ఆలయ ధర్మకర్త రెడ్డి సంపత్ రెడ్డి శాలువాతో సత్కరించాగ ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాటా ్లడుతూ ఆలయంలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగుగా జరిగిందన్నారు. భక్తులు శివ నామ స్మరణంలో మునిగి పోయారని తెలి పారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండా లని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమలో పాల్గొ నడం తన అదృష్టంగ బావిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచన - శ్రీనివాస్ రెడ్డి, ఆయా ఆలయాల ధర్మకర్తలు మీసా సత్యనారాయణ, పోలాడి దేవేందర్ రావు ,అడప రవి, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, సభ్యులు అడప శ్రీనివాస్, రామినేని రమణ, చెలికాని సదయ్య, తోట అంజి, కొముురెల్లి,తాళ్ల రాజమణి, సంగ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి,నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,చాలిగంటి సంపత్, గసికంటి సంపత్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, వాల అంజిత్ రావు, మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి, ,ముక్కెర సతీష్, బుర్ర శ్రీధర్ గౌడ్,సునిల్, రావుల రవి గౌడ్,మాశం రామకృష్ణ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భోళా శంకరుని కృపతో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

### - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, వీణవంక**



భోళా శంకరుని కృపతో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహాశివరాత్రి ని పురస్కరించుకొని వీణవంక మండలంలోని వీణవంక, చల్లూరు, నర్సింగాపూర్, ఘన్ముకుల గ్రామాలలోని శివాలయాలల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఆ శివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, మంచి వర్షాలు కురవాలని, పాడి పంటలతో రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, ఇల్లంతకుంట ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్, మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య, కామిడీ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ లత - శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ భానుచందర్, ఆలయ చైర్మన్ రాముడి శ్రీనివాస్, తాళ్లపల్లి మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ లో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు.

**సూర్య,కరీంనగర్ రూరల్**



శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఆదర్శనగర్ లోని శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు, తెల్లవారు జాము నుంచే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. శివనామ స్మరణలతో ఆలయం మారు మోగింది. భక్తిశ్రద్ధలతో పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ఏకాదశ రుద్రాభిషేకాలు, రుద్ర హెూమాలు నిర్వహించారు. ఉపవాస దీక్షలతో స్వామివారిని దర్శించుకునే భక్తుల కోసం నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఆలయంలో విద్యుత్‌దీపాలంకరణలతో నిర్వాహకులు అందంగా తీర్చిదిద్దారు, సాయంత్రం శివ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించి పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మెతుకు కనుకయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు,



## నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో నారీ శక్తి ఫిట్నెస్ రన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో కళాశాల విద్యార్థినిలకు నారీ శక్తి ఫిట్నెస్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న యువజన సంఘాల ప్రతినిది తొర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళ శక్తివంతురాలు అయినప్పుడే, దేశం శక్తివంత మవుతుందనే నినాదం తో నెహ్రూ యువకేంద్రము ఈ ప్రోగ్రాంను చేపట్టిందన్నారు . విభిన్న రంగాల్లో మహిళలు సాదిస్తున్న అపూర్వమైన విజయాలు నారీశక్తి ని చాటుతున్నాయని తెలిపారు. పోటీల్లో పాల్గొని విజయం సాధించిన వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు కళాశాల చెర్మెన్ గోవిందారం కృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శేఖర్, యువజన సంఘాల నాయకులు తొర్తి శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 10న జరిగే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

### - జక్కే వీరస్వామి గౌడ్

**సూర్య, జమ్మికుంట రూరల్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ తెలిపారు. శుక్రవారం జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో గౌడ గీతా కార్మికులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల10న ఆదివారం రోజున మధ్యాహ్నం 12 గంటల నుండి వి కన్వెన్షన్ బొమ్మకల్ బైపాస్ రోడ్డు కరీంనగర్ లో గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనానికి భారీ సంఖ్యలో గౌడ సోదరులు, పొన్నం ప్రభాకర్ గౌడ్ అభిమానులు, అన్ని గౌడ సంఘాల నాయకులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హుస్నాబాద్ గడ్డపై మాజీ ఎమ్మెల్యే దేశిని చిన మల్లయ్య గౌడ్ వారసుడిగా అసెంబ్లీలో అడుగుపెట్టి బలహీన వర్గాలకు ఆదర్శంగా నిలుస్తు తెలంగాణ మంత్రిగా బాద్యలు నిర్వహిస్తున్న ప్రభాకర్ గౌడ్ కి, గౌడ సోదరులు, బీసీలు అండగా నిలబడితే మరింత ఎత్తుకు ఎదిగి సర్వాయిపాపన్న వారసుడిగా మరింత అత్యున్నత పదవులు వరిస్తాయని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సోదరులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని వీరస్వామి గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గౌడ సంఘాల నాయకులు తాళ్లపల్లి శంకర్ గౌడ్, జక్కే రాజయ్య గౌడ్, పోశాల శ్రీనివాస్ గౌడ్, జక్కే చంద్ర మొగిలి గౌడ్, జక్కే శ్రీనివాస్ గౌడ్, గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి జీవిత చరిత్రపై బుర్ర కథ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

మండలంలోని సూర్యాపేట జిల్లా కు చెందిన బుర్ర కథ కళాకారులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి జీవిత చరిత్ర ను బుర్ర కథ రూపంలో మండలంలోని రామక్రిష్ణకాలనీ గ్రామంలో నిర్వహిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పాలోజు నాగభూషణం తెలిపారు.గురువారం రాత్రి నుండి ప్రారంభమైన ఈ బుర్ర కథ ఆదివారం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లా వర్ధమానుకోట గ్రామానికి చెందిన బుర్ర కథ కళాకారులు ఆకుల వెంకటయ్య, తోట రామ్మూర్తి,మామిడి వీరయ్య ల బృందం ఈ బుర్ర కథ ను వినిపిస్తున్నారని తెలిపారు. కాలజ్ఞానం ను ప్రజలకందించిన మహానుభావుడైనటువంటి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర గ్రామీణ ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పడానికి బుర్రకథ సరళమైన విధానమని నిర్వాహకులు పేర్కొన్నారు.వీరబ్రహ్మేంద్ర స్వాములవారి జీవిత చరిత్ర ను జనన ఘట్టం, కాలజ్ఞాన ఘట్టం, కళ్యాణఘట్టం, సమాధి ఘట్టం అనే నాలుగు ఘట్టాలను నాలుగు రోజుల పాటు వివరించనున్నట్లు కథకులు తెలిపారు.

## శివోహం శివోహం.....

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు పట్టణ పరిధిలోని పురాతనమైన ఆబాది జమ్మికుంట శివాలయం తో పాటు పట్టణంలోని బొమ్మల గుడికి ఉదయం నుండే వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు స్వామివారికి పలు విధ అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఆలయాలన్నీ శివనామస్మరణతో మార్మోగిపోయాయి శివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడతల ప్రణవ్ బాబులు పట్టణంలోని శివాలయాలను దర్శించుకుని పూజలు జరిపారు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు

## అంగా రంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణం.

**సూర్య శంకరపట్నం**

శంకరపట్నం మండల కేంద్రంలోని చింతలపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ శివ పార్వతుల కళ్యాణం వైబవంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని చింతలపల్లి శివారులో శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ప్రతి సంవత్సరం మహా శివరాత్రి పర్వదినం ఇక్కడ శ్రీ శివ పార్వతుల కళ్యాణం నిర్వహిస్తారు. దానిలో బాగంగా శుక్రవారం రోజు ఆలయకమిటి అధ్వర్యంలో కన్నుల పండుగగా ఆలయ పూజారి హరిదాస్ హరికృష్ణ స్వామి అద్వర్యంలో కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అలయకమిటి చైర్మెన్ నిమ్మచెట్టి తిరుపతి దంపతులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్, దంపతులు పల్ల తిరుపతి, కొమ్మాదిని సతీష్, కొనుగంటి మహేష్, రెమిడి రాజిరెడ్డి, కమిటి సబ్యులు భక్తులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బిజెపి నాయకులు మాడుగుల ప్రవీణ్ కుటుంబానికి మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. కడు బీదరికంలో ఉన్న ప్రవీణ్ కుటుంబానికి తమ వంతు బాధ్యతగా రూ. 11,500 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎఫ్ గౌరవ అధ్యక్షులు వేల్పుల రత్నం, అధ్యక్షులు ఆడేపు సురేందర్, నాయకులు రొంటాల సుమన్, మట్టెడ ప్రకాష్, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, సైదాపూర్ మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకట రాజం, మోరే కుమార్, బొడ్డు అయిలయ్య, కండె తిరుపతి, బత్తుల రాజలింగం, మాడుగుల విజయ్ కుమార్, మాడుగుల శివ, పర్లపల్లి రామాంజనేయులు, మేకల మల్లేష్, ఎర్ర శ్రీధర్, ఎర్ర రాజ్ కుమార్, మాడుగుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ తిరుపతి

**సూర్య, వీణవంక**



వీణవంక పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా తోట తిరుపతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ బి. వంశీ కృష్ణ కరీంనగర్ కమిషనరేట్ కు అటాచ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల కోసం పోలీస్ స్టేషన్ కు నేరుగా రావచ్చుని, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

# శివనామ స్మరణలతో మార్మోగిన శైవ క్షేత్రాలు

**సూర్య ధర్మపురి**



జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలో ని శివాలయాలు శివనామ స్మరణలతో మార్మోగాయి. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరి ంచుకొని శుక్రవారం ధర్మపురి మండలంలోని శివాలయాలను భక్తులు వేల సంఖ్యలో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. నేరెళ్ల శివారులోని సాంబశివ ఆలయాన్ని పరిసర ప్రాంత ప్రజలు దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ధర్మపురి పట్టణ కేంద్రంలోని కమలాపూర్ రోడ్ లో గల శ్రీ అక్కపెల్లి రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుండి స్వామివారి పూజలలో పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయమైన రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం స్వామి వారికి అర్చన, అభిషేకం తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు వేల సంఖ్యలో క్యూ లైన్ ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో రాత్రి స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని, స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యార్థం అన్ని వసతులు ఏర్పాటు చేశారు. దేవాలయంలో భక్తుల శివనామ స్మరణలతో ఆ ప్రాంతాలు మారుమోగాయి. దేవాలయ ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్ ల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**స్వామివారి కల్యాణానికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని శ్రీ అక్కపెల్లి రాజ రాజేశ్వర స్వామి వారి దేవస్థానంనకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పక్షాన ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ దంపతులు, రెనవేశన్ కమిటి చైర్మన్ ఇందారపు రామయ్యలు స్వామివారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. వీరి వెంట రెనవేశన్ కమిటీ సభ్యులు వేముల నరేష్, గునిశెట్టి రవీందర్, సూపరింటెండెంట్ కిరణ్ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, దేవస్థానం సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**- భక్తులతో పోటెత్తిన శివాలయాలు**

**సూర్య జగిత్యాల**



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం జగిత్యాల జిల్లాలో శివాలయాలు భక్తులతో పోటెత్తారు. సారంగపూర్ మండలం పెంబట్ల లోని దుబ్బరాజన్న ఆలయానికి వేకువ జాము నుంచే భక్తులు స్వామి వారి దర్శనం కోసం భారులు తీరారు. ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. జగిత్యాల గ్రామీణ మండలం పొలాస పౌలస్తేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. వేకువ జామునుంచే స్వామి వారిని దర్శించుకోవడం కోసం భక్తులు క్యూ లైన్ లలో వేచి చూసారు. జగిత్యాల పట్టణంలోని గుట్ట రాజేశ్వర స్వామి ఆలయంలోనూ భక్తుల తాకిడి కొనసాగింది.

## శివాలయాల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి పూజలు

**సూర్య ధర్మపురి:**



మండలంలోని నెలకొని ఉన్న శివాలయాలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం లక్ష్మణ్ కుమార్ మండలంలోని శ్రీ అక్కపెల్లి రాజేశ్వరి స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి, నేరెళ్ల శివారులోని సాంబశివ ఆలయాన్ని దర్శించుకున్నారు.

**ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ**

మహా శివరాత్రి సందర్భంగా స్వామి వారిని దర్శించుకొన్నదుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆ మహాశివుని ఆశీర్వాదాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ధర్మపురి నియోజకవర్గ ప్రజలపైన ఎళ్ల వేళల ఉండాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కపెల్లి రాజేశ్వర స్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షులు సీపతి సత్యనారాయణ, సభ్యులు ఒడ్డేటి రాజన్న, దేవస్థాన ఈవో సంకటాల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, నాయకులు భాస్కర్ రెడ్డి, బలిపెల్లి లింగన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గ, పరిసర ప్రాంతాలకు చెందిన నిరుపేదలు 15 మందికి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శుక్రవారం ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి,ఉచిత మందులు,కళ్ళ అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.విజయ్,బి అర్ ఎస్ నాయకులు చిట్ల రమణ, జుంబర్తి శంకర్,ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్ల సిఐకి ఘన సన్మానం

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల సీఐ ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన సురేష్ బాబును ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మాని ంచారు. ఆయనను శాలువాతో సన్మానించి, మిఠాయి తినిపించారు. భారత రాజ్యాంగం ముఖ్యాంశాల బుక్కును అందజేశారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ రాజ్యాంగం వల్లే ఈహోదాలో ఉన్నామని అన్నారు. సర్కిల్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా వచ్చి తనను కలిసి చెప్పవచ్చునని తెలిపారు. శాంతిభద్రతలను కాపాడడం అందరి బాధ్యత అని, అందుకోసం చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, సీనియర్ పాత్రికేయులు బలిజ రాజారెడ్డి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, కోశాధికారి భూపల్లి నగేష్, దేవయ్య ,రంగయ్య సురేందర్ తదితరులు ఉన్నారు.



## మహా అన్నదానానికి యుఎంటి సభ్యుల విరాళం

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల మండలం సంగెం గ్రామంలోని శ్రీ సంఘ మహేశ్వర జాతర సందర్భంగా యూనిటీ మెటా టోకెన్ (యు ఎం టీ) క్రిప్టో కరెన్సీ సభ్యులు రూ.25,116/- మహా అన్నదానానికి విరాళంగా అందజేశారు. శుక్రవారం మహా శివరాత్రి ని పురస్కరించుకొని యు ఎం టీ సృష్టి కర్త బ్రిజ్ మోహన్ ఆదేశాల మేరకు, శివ గంగ, ధరూర్ సారధ్యంలో కటుకం మురళి, ఇందూరి నరేష్, మారంపల్లి రవీందర్, తోగరి రవీందర్, అన్నాడి మనోహర్ రెడ్డి, కటుకం ప్రభాకర్, కటుకం చంద్ర శేఖర్, అద్దగట్ల రాజేశం, దువ్వ సత్యనారాయణ, గడప మనోహర్, అషాడపు పోషెట్టి, హనుమండ్ల శివ గణేష్, గుంటుక రఘు, డా. జక్కని గణేష్, మారు భూమా రెడ్డి, గట్ల శ్రీనివాస్, వనతడుపుల సత్తయ్య, శ్రీధర్ లు ఆలయ కమిటీ అధ్యక్షులు ఎన్నమనేని రామ్ చందర్ రావు కు అందజేశారు. ఆలయ కమిటీ వారు యు ఎంటీ సభ్యులకు స్వామి వారి ప్రసాదం అందజేసి వారిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పోతుగంటి చిన్న భూమయ్య, చెప్యాల నర్సయ్య, చీటీ వెంకట్ రావు, గొడ్డుబర్ల సుదర్శన్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య -కోరుట్ల**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సామాజిక సేవలో సేవలందిస్తున్న మహిళ వాగ్దేవి క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతి రంగంలో మహిళలు సాధికారతను చాటుతూ సామాజిక సేవారంగంలో విశిష్టమైన సేవలందిస్తు సమాజానికి దిశా దశను చూపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కటకం రాజేంద్రప్రసాద్ ,పాటిల్ ధరందీప్ ,గోనె శ్రీహరి, కటకం మల్లికార్జున్ ,కైలాస నాగేశ్వరరావు ,లింగ ఉదయ్, ప్రదీప్ ,శేఖర్, సురేఖ, సుజాత, కళ్యాణి ,రేవతి, దేవిశ్రీ, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకం పేదవర్గాలకు వరం

**-ఎంపిటిసి డబ్బు జగన్ మోహన్ రెడ్డి**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని డబ్బుతిమ్మయ్యపల్లి గ్రామం లో శుక్రవారం రోజు విద్యుత్ అధికారులు, గ్రామ ప్రజలు, నాయకులతో కలిసి గృహ జ్యోతి కి అర్హులైన పేద కుటుంబాలకు జీరో బిల్లు రశీదులను ఎంపిటిసి డబ్బు జగన్ మోహన్ రెడ్డి అందించారు. ఈ సంధర్భంగా హిమ్మత్ రావుపేట ఎంపిటిసి డబ్బు జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ను అమలు చేయడం జరిగింది అని అన్నారు. గృహ జ్యోతి పథకం అనేది పేద వర్గాల ప్రజలకు ఒక వరం లాంటిది అని చెప్పారు. రెండు వందల యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించుకునే ప్రతి పేద కుటుంబానికి వర్తిస్తుంది అని చెప్పారు.ఇప్పటి వరకు దరకాస్తు చేసుకోని వారు మండల పరిషత్ కార్యాలయం లో ధరకాస్తు చేసుకోవాలని సూచించారు.గృహ జ్యోతి పథకం ద్వారా లబ్ది పొందుతున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. గృహ జ్యోతి పథకం ను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం గంగయ్య, పూ%శీ%ద్ర మధు, ద్యాగటి దేవయ్య, లగిసెట్టి సత్తయ్య, విద్యుత్ అధికారులు సురేష్,గ్రామ ప్రజలు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సాంబశివున్ని దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల

**సూర్య ధర్మపురి**

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం లోని నేరెళ్ల, గోవిందుపల్లెల ఉమ్మడి దేవాలయమైన శ్రీ సాంబశివ ఆలయాన్ని మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని స్మరించుకొని శుక్రవారం ధర్మపురి మండల కేంద్రంలోని శ్రీ అక్కపెల్లి రాజేశ్వర స్వామి, లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయం దేవాలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి, మండలంలోని శ్రీ సాంబశివ ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం....

**- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు**



**సూర్య-పెద్దపల్లి రూరల్**

మహా శివరాత్రి పురస్కరించుకుని మండలం లోని అన్ని గ్రామాల్లో వేద మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండుగగా శివపార్వతుల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుండే భక్తులతో శివాలయాలు శివ నామస్మరణతో మారు మోగాయి. ఉదయము శివ లింగానికి పాలా భిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహి



ంచారు . ఉత్సవ మూ ర్తులను ఆరు బయట నుం

చి భక్తుల మధ్యలో వేదమంత్రాల తో కల్యాణం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**రాగినేడు లో...**

మండలం లోని రాగినేడు గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయంలో రాష్ట్ర మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**పెద్దకల్వల, కొత్తపల్లి గ్రామాల్లో...**



మహా శివరాత్రి పురస్కరించుకుని మండలం లోని పెద్దకల్వల గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో, కొత్తపల్లి సోమలింగేశ్వర ఆలయంలో వేద మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండుగగా శివపార్వతుల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుండే భక్తులతో శివాలయాలు శివ నామస్మరణతో మారుమోగాయి. ఉదయము శివ లింగానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఉత్సవ మూర్తులను ఆరు బయట నుంచి భక్తుల మధ్యలో వేదమంత్రాల తో కల్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శిలారపు సత్యం, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా మహా శివరాత్రి వేడుకలు

**- భక్తులతో నిండిపోయిన ఆలయాలు**

**- ఘనంగా శివ కల్యాణ మహోత్సవం**

**సూర్య - సుల్తానాబాద్:**

మండలం లోని పలు శివాలయాలలో, పట్టణంలోనీ గుడుమిట్టపల్లి పురాతన రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు సుల్తానాబాద్ శివాలయం లో మహాశివరాత్రి పర్వదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తుల శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. మహాశివుని దర్శనం కోసం ఉదయం నుండి భక్తులు ఆలయాలకు పోటెత్తారు. పలు ఆలయాల్లో మహిళలు, భక్తులు శివునికి అభిషేకం చేసి దీపారాధన, గోగిపూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్ధానిక శివాలయంలో వేద బ్రాహ్మణులు వల్లకొండ మహేష్, వల్లకొండ రమేష్ మంత్రోచ్చారణ ల మధ్య పార్వతిపరమేశ్వరులకు కళ్యాణం నిర్వహించారు. శివ కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు దంపతులు, శివపార్వతుల విగ్రహాలను కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చి కళ్యాణం జరిపించారు. పలు ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు దంపతులను శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లెంకి సత్యనారాయణ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు చేపూరి రవీందర్ గౌడ్, దూడం లింగమూర్తి, గందే రాజు, న్యాతరి శ్రీలత, సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ, సాదుల సుగునాకర్, కొమురవెల్లి భాస్కర్ అల్లెంకి అరుణ్ కుమార్ లతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# శివనామ స్మరణతో మారుమోగిన ఆలయాలు

**- ఉదయము నుంచే ఆలయాల్లో పోటెత్తిన భక్తులు.- భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మహాశివరాత్రి సందర్భంగా శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పలు ఆలయాలు భక్తుల తో కిటకిటలాడాయి. మండల కేంద్రంలోని భవాని సహిత సిద్దేశ్వర ఆలయం , శ్రీ వెంకటశ్వర హరి హర క్షేత్రం , జగత్ మహా మునీశ్వర ఆలయం, శ్రీ మార్కండేయ ఆలయం, కున్నారంలోనీ శ్రీ



జగదాంబ ఆలయం, మడిపల్లిలో ఆంజనేయ స్వామి ఆలయం తో పాటు ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో ఉదయం నుంచే భక్తులు పుణ్య స్థానాలు ఆచరించి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో భక్తులు బారులు తీరారు. భక్తులు శివునికి పంచామృతాలతో అభిషేకాలు, పలాభిషేకం, నెయ్యాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి జాగారం చేశారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో బిల్వ పత్రి తో ప్రత్యేక పూజలు నిర్వహించి శివలింగంపై బిల్వ పత్రులు ఉంచి ఓం నమశ్శివాయ అంటూ పంచక్షరి మంత్రం పటించారు. ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ ఎవరైతే మహా శివరాత్రి రోజు శివుని కొలుస్తారో వారి సర్వ



పాపాలు తొలిగి, ఆ పరమ శివుని దీవెనలు, ఆశీర్వాదాలు అందుతాయని తెలిపారు, వేద బ్రాహ్మణులు నిట్టూరి అంబరీష్ శర్మ, సువర్ణ రాజేందర్ శర్మ, నిట్టూరి త్రిలోక శర్మ, పవన్ శర్మ తదితరులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ కు తాడిచర్ల బొగ్గు బ్లాక్

**-కుదిరిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థని బలోపేతం చేసేందుకు తాడిచర్ల బ్లాక్-2 బొగ్గు గని కేటాయించాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు ఢిల్లీలో కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి విజ్ఞప్తి చేశారు. జయశంకర్ భూపాల పల్లి జిల్లాలోని తాడిచర్ల రెండవ బ్లాక్-2 బొగ్గు గని కేటాయింపుకు పూర్తి అనుకూలత ఉందని డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. డిప్యూటీ సీఎం విజ్ఞప్తి మేరకు కేంద్ర మంత్రి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. త్వరలో సింగరేణి కాలరీస్ కు కేంద్రం నుంచి బొగ్గు గని కేటాయింపుకు సంబంధించిన ముందస్తు అనుమతి లేఖను ఇస్తామన్నారు. తాజా గని కేటాయింపుతో సింగరేణిలో ప్రతి ఏడాది ఐదు మిలియన్ టన్నుల ఉత్పత్తి పెరగనుంది. 30 ఏళ్ల పాటు కొత్త గనిలో తవ్వకాలు జరుపుకునేందుకు అవకాశం ఏర్పడింది. తాడిచర్ల బ్లాక్ 2 కొత్తగని ద్వారా 30 ఏళ్ల జీవితకాలంలో 182 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలను వెలికి తీసేందుకు అవకాశం ఏర్పడింది. సింగరేణికి కేటాయించిన ఒరిస్సా రాష్ట్రంలోని నైనీ బ్లాక్ లోను సింగరేణి బొగ్గు ఉత్పత్తికి అడ్డంకులు తొలగించేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడాలని కేంద్ర మంత్రుని డిప్యూటీ సీఎం కోరగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ చర్చల్లో డిప్యూటీ సీఎం వెంట సింగరేణి కాలరీస్ చైర్మన్ నేనావత్ బలరాం నాయక్, సిఎండి సయ్యద్ అలీ రిజ్వీ, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్. సింగరేణి డైరెక్టర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మార్మోగిన శివనామ స్మరణ

**- నేత్రపర్వంగా శివపార్వతుల కల్యాణం**

**సూర్య జాలపల్లి**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపవాసాలతో ఇష్టదైవమైన భోళా శంకరుడిని ఆరాధించారు. కోరిన కోర్కెలు తీర్చే శివయ్యగా పేరు పొందడంతో మండలం నుండే కాకుండా ఇతర మండలాల నుండి ప్రజలు పోటెత్తి రావడంతో ఆలయం క్రిక్కిరిసిపోయింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యాలు కలగకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేసి స్వామివారిని దర్శించుకొనుటకు సౌకర్యాలు కల్పించారు.శివపార్వతుల కల్యాణం కన్నుల పండువగా సాగింది. శివాలయ మండపంలో పార్వతీ, పరమేశ్వరులను పట్టు వస్త్రాలు, బంగారు ముత్యాలు,వివిధ రకాల పూలమాలలతో దివ్యమనోహరంగా అలంకరించి ప్రత్యేకసేవలో తీర్చిదిద్దారు. అలంకార సేవ, శివపార్వతుల కల్యాణ పట్టు వస్త్రాలను వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాలతో అర్చకులు శివాలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణమండపంలో వేదికపై అధిష్ఠింపజేశారు. సకల విఘ్నాధిపతి విఘ్నేశ్వరుడికి తొలిపూజలతో అర్చకులు కల్యాణతంతు ప్రారంభించారు. నూతన వధూవరులైన పార్వతి పరమేశ్వరుడికి యజ్ఞోపవీతధారణ పర్వాలు జరిపిన అర్చకులు జీలకర్రబెల్లం, కన్యాదానతంతు నిర్వహించారు. వేదపండితులు నిర్ణయించిన సుముహూర్తంలో అమ్మవారి మెడలో పరమేశ్వరుడు మాంగల్యధారణ చేశారు.స్వామి అమ్మవార్ల



శిరస్సులపై ముత్యాల తలంబ్రాలను అర్చక, వేద పండితులు వేదోక్త పఠనాల నడుమ అలంకరింపజేసే ఆధ్యాత్మిక ఘట్టాలు భక్తుల జయజయ ధ్వానాల నడుమ వైభవంగా కొనసాగాయి.



శివపార్వతుల కల్యాణ వేడుకలను దేవస్థాన పురోహితులు ఉద్దండ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో శివశర్మతో కలిసి నిర్వహించగా కళ్యాణ కార్యక్రమంలో అశేష భక్త జనవాహినితో పాటు ఆలయ పునర్నిర్మాణ కర్త నల్ల మనోహర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పొట్టాల మల్లేశం,మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్,కూసుకుంట్ల రామ్ గోపాల్ రెడ్డి, అమరగాని ప్రదీప్ కుమార్,కొప్పుల మహేష్, మద్దపల్లి శ్రీనివాస్, ముమ్మాడి సత్యం,తుమ్మ సతీష్, మేరుగు రమేష్, మల్లెత్తుల సంతోష్, కొమ్మ సతీష్, సింగిరెడ్డి మహిపాల్, గుమ్మడి సంతోష్ పహిల్వాన్,బెజ్జంకి రమేష్,బండి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

- తెల్లవార్లు శివనామ స్మరణతో దేవాలయాలు

**సూర్య, హుజురాబాద్**

పరమశివుడిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే భక్తులు శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజల నడుమ జరుపుకున్నారు. హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపవాడలోని శివాలయం, కిందివాడలోని పరమేశ్వరాలయం, అయ్యప్ప స్వామి దేవాలయాలతో పాటు పెద్ద పాపయ్యపల్లి, చెల్పూర్, కందుగుల, సిర్సపల్లి, కాట్రపల్లి, బోర్నపల్లి తదితర దేవాలయాల్లో ఉదయం నుండే భక్తులు దేవాలయాలకు వెళ్లి ఆ పరమశివుడిని తమ కుటుంబాన్ని కటాక్షించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లను దేవాలయ కమిటీలు చేశాయి. ప్రతాపవాడలోని



సాంబశివాలయంలో కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేయడమే కాకుండా తెల్లవారుజాము వరకు భజనలు, సంగీత విభావరి, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. లింగోద్భవం సమయంలో భక్తులు శివుడిని దర్శించుకోవడానికి వీలుగా ప్రత్యేక ఏర్పాట్లను చేసింది.

**శివుడికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి....**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంతో పాటు బోర్నపల్లి, సిర్సపల్లి, కందుగుల, చెల్పూర్ తదితర గ్రామాలలోని దేవాలయాల్లో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు, ధర్మకర్తలు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించారు.

**శివాలయాల్లో పూజలు చేసిన ప్రణవ్ బాబు....**

హుజురాబాద్ ప్రాంతంలోని బోర్నపల్లి, హుజురాబాద్, చెల్పూర్ తదితర గ్రామాల్లో శివాలయంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా హుజు రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెంట ఎస్సీ కార్పొ రేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇప్పలపల్లి చందు పాల్గొన్నారు.

## భక్తులకు గోదావరి తీరంలో మజ్జిగ పంపిణీ

**సూర్య మంథని**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంథనిలో గోదావరి స్నానానికి విచ్చేస్తున్నటువంటి భకు_్తలకు మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ శ్రీరామ్ బట్ల సంతోషిని శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంథని శాసనసభ్యులు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని పరమశివుని ఆశీస్సులతో యావత్ ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణంలోని కాంగ్రెస్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శ్రీధర్ బాబు ఆదేశానుసారం మరెన్నో సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో జరుగుతాయని పేర్కొన్నారు.



## బగుళ్లలో భక్తులకు అరటి పళ్ళు

**సూర్య ముత్తారం**

మహాశివరాత్రి సందర్భంగా మచ్చుపేట గ్రామంలోని అటవీ ప్రాంతంలో వెలసిన బగుళ్ల గుల్లకు విచ్చేస్తున్న భక్తులకు ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు చల్లని త్రాగునీరు, అరటి పండ్లు అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ- ఆనంద్, యూత్ జిల్లా అధ్యక్షుడు జెమినీ. ఈ కార్యక్రమంలో మచ్చపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలంలోని ముత్తారం, లక్కారం, అడవి శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి గ్రామాల పరిధిలోని విద్యుత్ ఉప కేంద్రాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ హన్మన్ దాస్ నాయక్ తెలిపారు. విద్యుత్ ఉప కేంద్రాలలో మరమ్మత్తులు జరుగుతున్నందున నేడు ఉదయం 09:00 గం"ల నుండి 01:00 గం"ల వరకు విద్యుత్ ఉప కేంద్రములో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని ఏఈ కోరారు.

## ఉత్తమ సీఆర్పీ, ఉపాధ్యాయురాలుకు ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రాంనగర్ లోని సెంటినరీ కాలనీ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు టీ. రజిత,రామగిరి ఎంఈఓ కార్యాలయంలో పనిచేస్తున్న సీఆర్పీ మట్ట మమత లు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా, సీఆర్పీ గా ఎంపికయ్యారు. మహిళ దినోత్సవం సందర్భంగా వీరిని పెద్దపల్లి డీఈఓ డి.మాధవి, రామగిరి ఎంఈఓ పల్లెపాటి సంపత్ రావు లు వీరిని సన్మానించారు.

## సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్, కేశనపల్లి గ్రామాలలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంజూరు చేసిన పలు సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనార్టీ సెల్ ముత్తారం మండల అధ్యక్షుడు వాజిద్ పాషా. ఈ కార్యక్రమంలో అడవిశ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కేశనపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెగడ కుమార్, సింగనవేన సదయ్య, రాజేందర్, సదానందం, లింగయ్య, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మండలానికి చేరిన వికసిత్ భారత్ ప్రచార రథం

**సూర్య జూలపల్లి**

బీజేపీ వికసిత్ భారత్ సంకల్ప ప్రచార యాత్రలో భాగంగా శుక్రవారం ప్రచార రథం మండల కేంద్రానికి చేరింది. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో చేసిన అభివృద్ధి పనులను దేశ భవిష్యత్తు కోసం చేపట్టిన కార్యక్రమాలను వీడియో స్క్రీన్ ద్వారా ప్రజలకు చూపించారు.ఈ కార్యక్రమ నిర్వాహకులు బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్ మాట్లాడుతూ మునుపెన్నడు లేని విధంగా దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న సందర్భంగా మరి ఒకసారి మోడీ గారికే పట్టం కట్టి దేశ అభివృద్ధి లో ప్రతి ఒక భారతీయుడు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ఆవుల రాజు, భూసారపు రవిందర్,కోడూరి సాంబ మూర్తి,బొంగాని శ్రీనివాస్,సాయి, అనిల్, అజయ్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ లో మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య మహిళా కార్మి కులను ఘన ంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని డీ.ఎల్.పీ.ఓ అటుకాపురం. శంకర్, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, భోగే లింగయ్య,సెక్రటరీ ఎం.ఏ.కరీమా బేగం,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కమాన్ పూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జూలపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ పంచాయతీ సిబ్బందికు, ఆశా వర్కర్లను ఘనంగా సన్మానం చేశారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, లయన్ కోశాధికారి డాక్టర్ విజయకుమార్, లయన్ బొల్లపల్లి శంకర్ గౌడ్, లయన్ పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, లయన్ జబ్బర్ ఖాన్, లయన్ అనవేని లక్ష్మీరాజం, లయన్ బొజ్జ సాగర్ పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కేంద్ర ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకుందామనీ పీవోడబ్ల్యూ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రజిత పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 114వ దినోత్సవం సందర్భంగా రామగిరి మండలం సెంటనరీ కాలనీలో మార్చి-08 వ తేదీన మహిళా సంఘం పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా 114వ దినోత్సవం జరపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.రజిత మాట్లాడుతూ 1910వ సంవత్సరంలో 10 మార్క్ రాజధాని అయిన కో పెన్ లో రెండవ సోషలిస్టు కాన్ఫరెన్స్ లో జర్మనీకి చెందిన కమ్యూనిస్టు నాయకురాలు క్లారా జెట్ కిన్ మార్చి-08 దినాన్ని శ్రామిక దినముగా ప్రకటించాలని ప్రతిపాదించగా మహాసభ ఆమోదించడం జరిగిందని అన్నారు. భారతమాత జై అంటూనే బేటి పడావో బేటీ బచావో అంటూ నరేంద్ర మోడీ నినదీస్తూనే ప్రతిరోజు వందలాదిమంది ఆడపిల్లలు ఉసిరిపోసుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాశంలో సగం మనం అంటూనే ఆడవాళ్లను వివక్షతకు బలి చేస్తూ రెండో తరగతి పౌరులుగా గుర్తించడం దుర్మార్గమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వరకట్నం దురాచారాలను అశ్లీష సాహిత్యాన్ని నిర్మూలించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పద్మ, రేణుక, వసంత, శ్యామల, కనకలక్ష్మి, రాధా, సరోజన, విజయ, ఓదమ్మ, సావిత్రి, ఈ.లక్ష్మి, రాజమ్మ, పద్మ, మల్లమ్మ, శాంతమ్మ, జి.విజయ, రాధ పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్ వ్యాపార సముదాయాల అధ్యక్షుడిగా గోపాల్ గౌడ్

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వ్యాపార సముదాయాల అసోసియేషన్ అధ్యక్షుడిగా భీముని గోపాల్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం నాడు వ్యాపార వాణిజ్య సంస్థల యజమానులు సమావేశమై ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కిరణ్ రెడ్డి, రావికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎండి సాబీర్ పాష, సలహాదారుగా జక్కుల చంద్రశేఖర్, కార్యదర్శిగా నీలం రమేష్ పటేల్, సహాయ కార్యదర్శిగా ముక్క రాజేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## శ్రీ శివాలయం ధర్మకర్తల మండలి నియామకం

**సూర్య - సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ శివాలయం కమిటీ నూతన ధర్మకర్తల మండలి నియమిస్తూ దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రతిపాదనలతో ధర్మకర్తల మండలి చైర్మన్ గా అల్లంకి సత్యనారాయణ తో పాటు డైరెక్టర్లుగా చేపూరి రవీందర్ గౌడ్, దూడం లింగమూర్తి. గందె రాజు. న్యాతరి శ్రీలత లను నియమించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఆల్లెంకి సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో శ్రీ శివాలయం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లును ఘనంగా సన్మానించారు.

## మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**సూర్య, వీణవంక**



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అంబుజా సిమెంట్ వారి సౌజన్యంతో శ్రీ వెంకటరమణ ఎలక్ట్రికల్స్ వీణవంక వారి సౌజన్యంతో సుమారు 2 వేల మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీ వెంకటరమణ ప్రొప్రైటర్ కాసనకట్టు రాజా శేఖర్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన వేసవికాలం దృష్టిలో పెట్టుకుని భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే మండల ప్రజలకు, భక్తులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసారు.

# సింగరేణి సిఎస్ఆర్ నిధులతో ఉచిత ఉపాధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

**- ఏపీఏ జిఎం కొప్పుల**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సిఎస్ఆర్ నిధులతో నిర్వహించే ఉచిత ఉపాధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి సంస్థ సామాజిక బాధ్యత క్రింద సి.ఎస్.ఆర్ నిధులతో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మగ్గం డిజైనింగ్ మరియు టెక్స్ టైల్ ఫ్యాబ్రిక్ డైయింగ్ ఉచిత ఉపాధి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం సెంటినరీ కాలనీ లోని ఎం.వి.టి.సి నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. ప్రభావిత గ్రామాల యువత కు మగ్గం, టెక్స్ టైల్ డైయింగ్, కూరగాయల మరియు పండ్లకు సంబంధించిన ఆర్గానిక్ కల్టివేషన్, చిల్లి మరియు టర్మరిక్ గ్రైండింగ్ మిషన్స్ విభాగాల్లో ఉచితంగా ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ప్రస్తుతం ప్రాధాన్యత ఉన్నటువంటి వివిధ విభాగాల్లో సి. ఎస్.ఆర్ నిధులతో ఇచ్చినటువంటి ఈ ఉపాధి శిక్షణ ను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళ లకు సర్టిఫికెట్స్ అందజేశారు. సింగరేణి సంస్థ వివిధ నిధులతో పరిసర ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ఎన్నో రకాల పర్యావరణహిత, సామాజిక మరియు ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం, ఎస్వోటు జిఎం డి.బైద్య, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డి, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎంవిటీసీ మేనేజర్ మల్లన్న, డా.ఎ.ఆర్.రెడ్డి, డా. విజయ, బ్యాంక్ ఏజిఎం జై.ప్రకాష్ లతో పాటు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్పత్తి సాధనలో వెనుకంజ వేయవద్దు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధిద్దాం

**-ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉత్పత్తి సాధనలో వెనుకంజ వేయవద్దు...రక్షణతో కూడిన ఉత్పత్తి సాధిద్దామని ఆర్జీ–3 జిఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. ఆర్జీ–3 ఏరియాలోని గనులకు సంబంధించి భద్రత ,బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా పై ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర రావు శుక్రవారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఓసిపి –1, ఓసిపి –2 ఉపరితల గనుల ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఓ.బీ(మట్టి వెలికితీత)లక్ష్యాల అంశాలపై చర్చించారు. ఆర్జీ –3 ఏరియా వివిధ విభాగాల పనితీరును విశ్లేషించారు. ఈ సందర్భంగా వివిధ గనుల అధికారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు, అలాగే నిర్దేశించిన బొగ్గు రవాణా చేయడానికి అనుగుణంగా తమ వంతు కృషి చేస్తూ, లక్ష్యాలను భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను చేపట్టాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొన్ని రోజుల సమయం మాత్రమే ఉందని, ఏ రోజు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి అందరము కలిసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించుకోవడానికి తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలీషా, ఫైనాన్స్ ఏ.జి.ఎం పి.శ్రీనివాసులు, ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్టు అధికారులు నలజాల రాధాకృష్ణ, ఎన్.రమేష్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, ఐఈడీ డీజీఎం కాళెపు చంద్రశేఖర్, ఫారెస్ట్ డీజీఎం బానోత్ కర్ణ నాయక్, సివిల్ డీ.జీ.ఎం పద్మ రాజు,ఎస్టేట్స్ అధికారి కే.ఐలయ్య, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ లు ఆర్.శ్రీనివాస్, ఎం.నాగరాజు, మేనేజర్లు ఉదయ్ హరిజన్, కే.వి. రామరావు, నాణ్యత అధికారి బీ.వి.సత్యనారాయణ, పర్చేజ్ అధికారి ఈ.నాగేశ్వర రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మీనారాయణ లతో పాటు వివిధ విభాగాల అధిపతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోటేశ్వర స్వామి దర్శించుకున్న ప్రభుత్వ విప్

**సూర్య ఎండపల్లి**

మహాశివరాత్రి సందర్భంగా వెల్గటూర్ మండలం కోటిలింగాల లోని కోటేశ్వరస్వామి వారిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. మహా శివరాత్రి సందర్భంగా స్వామి వారిని దర్శించుకొన్నదుకు చాలా సంతోషంగా ఉందని,ఆ మహా శివుని ఆశీర్వాదాలు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పైన అదే విధంగా ధర్మపురి నియోజకవర్గ ప్రజలపై ఎళ్ల వేళల అనుగ్రహం ఉండాలని ఈ సందర్భంగా కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వెల్గటూర్అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

**- నిజామాబాద్ శివాలయంలో శివపార్వతుల కళ్యాణం జరిపిస్తున్న అర్చకులు**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంతో పాటు, నిజామాబాద్, వట్టిమల్ల పలు గ్రామాల్లోని శివాలయాలు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం శివనామస్మరణతో మార్మోగాయి.భక్తులు ఉదయమే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజామాబాద్ శివారులోని శివాలయంలో, కోనరావుపేట లోని మార్కండేయ ఆలయాల్లో వేద పండితుల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరిపించారు. భక్తులు జాగారంతో, ఒక్కపొద్దులతో దీపాలను వెలిగించి పూజలు నిర్వహించారు. మహిళలు శివపార్వతులకు ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## గొర్రె, మేక పిల్లలపై కుక్కల దాడి

**- 9 మూగజీవాలు మృతి**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కొండా పూర్ గ్రామంలో వీధి కుక్కల దాడిలో నాలుగు గొర్రె పిల్లలు, ఐదు మేకపిల్లలు మృతి చెందాయి. బాధిత రైతు బెదిరె రాములు తెలిపిన వివరాల ప్రకారం.... రాములు రోజు మాదిరిగానే గొర్రె, మేక పిల్లలను పాకలో ఉంచి మిగతా వాటిని మేతకు తోలు కెల్లాడు. ఈ క్రమంలో పాకలోని గొర్రె, మేక పిల్లలపై కుక్కలు దాడిచేసి చంపాయి.స్థానికులు గమనించి రాములు కు సమాచారం అందించగా చనిపోయిన గొర్రె, మేక పిల్లలను చూసి బోరున విలపించాడు. సుమారు రూ.80 వేల వరకు నష్టం జరిగినట్లు బాధితుడు వాపోయాడు.ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వేడుకున్నాడు.గ్రామాల్లో వీధి కుక్కల బెడద ఎక్కువైందని అధికారులు కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణముతో పాటు మండలంలోని శైవ క్షేత్రాలలో మహాశివరాత్రి సందర్భంగాఅంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి శైవ క్షేత్రాలలో భక్తులు స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు .అనంతరం శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని మహాదేవ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ప్రత్యేక పూజలు చేయగా పట్టణంలోని నందీశ్వర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండలంలోని సంఘం, యూసఫ్ నగర్ గ్రామాలతోపాటు దేవాలయాలలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ ,ఆయా వార్డుల కౌన్సిలర్లు ,ఎంపీపీ తోట నారాయణ, జెడ్పిటిసి దారిశెట్టి లావణ్య రాజేష్ ,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సూర్య రాజన్న సిరిసిల్ల

## ప్రజా హిత పాదయాత్రను విజయవంతం చేయాలి

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు**

**సూర్య మల్యాల**



ఈనెల10 న మల్యాల మండలం లో జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్న ప్రజాహిత పాదయాత్రను బిజెపి కార్యకర్తలు ప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుబింగి వేణు కోరారు శుక్రవారం మండల కేంద్రంలో ప్రాతికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరొక్క సారి ప్రధాని మోడీ అనే నినాదంతో బండి సంజయ్ చేస్తున్న ఈ యాత్ర ని ప్రజలు కార్యకర్తలు నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని గా ఒక్క రోజు సెలవు లేకుండా ప్రపంచ దేశాలలో, అగ్ర స్థానం లో నిల బెట్టిన మోడీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదం తో పేద ప్రజలు కి ఉచిత రేషన్ ఉజ్వల యోజన కింద మహిళ ల కి సిలిండర్ ని సబ్సిడీ ని పెంచి మహిళ లకి భారం లేకుండా చేసిన మోడీ ని మళ్ళీ ప్రధాన మంత్రి ని చేయాలని అన్నారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ని గెలిపించి మోడీకి కానుక ఇవ్వాలని అన్నారు. మల్యాల మండలంలో ఈనెల 10 న బండి సంజయ్ కుమార్ ప్రజాహిత పాదయాత్ర తాటిపల్లి గ్రామంలో మొదలై తక్కలపల్లి మ్యాడం పల్లి, మల్యాల పట్టణం మీదుగా పోతారం, మద్దుట్ల, గొర్రెగుండం గ్రామంలో ముగిస్తుందన్నారు. బిజెపి శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్య క్రమంలో బిజెపి మండలం అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్ రెడ్డి గాజుల మల్లేశం పాల్గొన్నారు

## దాహార్తి కోసం జనావసాల్లోకి వన్యప్రాణి

**- జనవాసాల్లోకి వచ్చిన చుక్కల దుప్పిని పట్టుకున్న స్థానికులు**

**సూర్య కోనరావుపేట**



దాహార్తి కోసం వన్యప్రాణులు అల్లాడుతున్నాయి. దాహం తీర్చుకునేందుకు నీటి వనరులను వెతుక్కుంటూ జనావాసాల్లోకి వస్తున్నాయి. కోనరావుపేట మండల కేంద్రంలో అటవీ ప్రాంతం నుండి దాహార్తిని తీర్చుకునేందుకు వచ్చిన చుక్కల దుప్పిని కుక్కలు తరమడంతో జనవాసాల్లోకి వచ్చింది. దీంతో స్థానికులు దుప్పిని పట్టుకొని అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.అటవీశాఖ సిబ్బంది వచ్చి దుప్పిని కంచర్ల అటవీ ప్రాంతంలోకి వదిలిపెట్టారు.అటవీశాఖ అధికారులు వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అటవీ ప్రాంతంలో నీటి తొట్టీలను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## డెంగీ లక్షణాలతో వ్యక్తి మృతి

**సూర్య కోనరావుపేట**



డెంగీ లక్షణాలతో కోనరావుపేట మండలం లోని ధర్మారం గ్రామంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన పిట్టల రాములు (52)వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో రాములు గత రెండు రోజులుగా జ్వరం రావడంతో గురువారం సిరిసిల్ల లోని ప్రైవేట్ హాస్పటల్ లో పరీక్షలు చేయగా డెంగీ పాజిటివ్ రావడంతో వైద్యులు కరీంనగర్ వెళ్లాలని చెప్పగా అప్పటికే పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు.వైద్యులు చికిత్స అందిస్తుండగా గుండె పోటు రావడంతో శుక్రవారం మృతి చెందాడు.మృతునికి భార్య రేణుక, కూతురు రమ్య,కుమారులు శ్రీకాంత్,ప్రశాంత్ ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మంచినీటి బోర్ల ను ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్.

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం లోని రామాజీ పేట గ్రామంలో ఎస్సీ కాలనీ,గంగపుత్ర కాలనీ లో మంచినీటి బోర్లను ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి ప్రారంభించారు. కాలనీవాసుల త్రాగు,నిత్యవసర కష్టాలు తీర్చడానికి మంచినీటి బోరు మంజూరు చేయాలని కాలనీవాసులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా,ఆయన ఎమ్మెల్సీ నిధుల ద్వారా రెండు బోర్లను,మోటార్లు మంజూరు చేసి కాలనీవాసుల తాగునీటి కష్టాలు తీర్చారు.ఈ సందర్భంగా ఆయా కాలనీవాసులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మోహన్ రెడ్డి, నారాయణ,రాములు, గంగారెడ్డి,మల్లారెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి, మహిళా దినోత్సవం కలిసి రావడం శుభ పరిణామం

**- పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య,రాయికల్2**

మహిళా లోకానికి ఇష్టమైన పండుగ మహాశివ రాత్రి పర్వదినం, అలాగే మహిళా దినోత్సవం ఒకే రోజు రావడం శుభ పరిణామం అని కరీంనగర్ పట్టభద్రుడు ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ మండలంలోని కొత్తపేట శ్రీ రాజ రాజేశ్వర నాగాలయంలో, ఇటిక్యాల రాజా రాజేశ్వర దేవాలయంలో, రాయికల్ గుడి కోట రాజరాజేశ్వర దేవాలయంలో శివపార్వతులను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చెరుకు రాజేశ్వర్ శర్మ,అజయ్ శర్మ, పాలకమండలి సభ్యులు పూర్ణకుంభంతో ఎమ్మెల్సీకి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం తో పాటుగా మహిళా దినోత్సవం కలిసి రావడం ఒక విధంగా మహిళలు ఆరాధ్య దైవంగా భావించే అటువంటి బోలా శంకరుడు ఈరోజు ఉద్భవించడం,ఈరోజు రాత్రి లింగ అర్చన చేయబడడం అందరూ ఉపవాసంతో బోలా శంకరుణ్ణి ఆరాధించడం అందరికీ ఆనవాయితీ అన్నారు. ఈ రెండు కూడా కలిసి రావడం యాధృచ్ఛికం అయినప్పటికీ, యావత్ మహిళా లోకాన్ని హృదయ పూర్వకంగా అభినందనలు తెలియజే స్తున్న అన్నారు. అలాగే మహిళా



దినోత్సవం అనేది యావత్ మహిళా లోకానికి ఒక విధంగా చెప్పాలంటే ఈ సమాజమే మహిళలతోటి ఉద్భవిం చింది అని చెప్పక తప్పదు అలాంటి మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్రం కల్పింప చేయబడే విధంగా రాజ్యాంగాన్ని మనం రచించుకోవడం, వారి సంక్షేమం తోనే కుటుం బాల అభివృద్ధి కూడా ఆధారపడి ఉన్నాయి అన్నా రు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ కార్యక్రమాన్ని అమలు చేయాలని తలపెట్టిన కానీ మహిళల పేరున చేపట్టడం ఒక విధంగా ఉదాహరణ అని భావించక తప్పదనీ, అలాంటి మహిళలు వారు వారి కుటుంబాలు పిల్లలు,వారి పిల్లల భవిష్యత్తు ముఖ్యంగా ఈ దేశ భవిష్యత్తు యువకులపై ఆధారపడి ఉందనీ, అలాంటి యువకులకు విద్య పట్ల ప్రోత్సాహం కల్పింపచేయ పడడంతోపాటు, ఆ విద్యకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రధానం అన్నారు. రాజకీయంగా ఏ పార్టీ అధికారం వచ్చిన, ప్రభుత్వము ఏర్పాటు చేసిన కానీ యువతకు ప్రాధాన్యత కల్పింప చేసే విధంగా మహిళలకు ప్రాధాన్యత కల్పింప చేసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి యొక్క బాధ్యతగా యువతకు అండగా నిలిచి వారందరికీ ఉపాధి కల్పింప చేయాలి అన్నారు. అనంతరం కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రం రాజరాజేశ్వర నాగాలయ కమిటీ చైర్మన్ దానవేని రాములు యాదవ్, తాజా మాజీ సర్పం చులు బత్తిని రాజేశం గౌడ్, మన్నెగుండ్ల నర్సవ్వ నరసయ్య, బెక్కం తిరుపతి, మండ రమేష్, అంజయ్య, ఎంపీటీసీ మందుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ చింతలపల్లి గంగారెడ్డి, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆలయ పాలక మండలి సభ్యులు బొంగుని భూమా గౌడ్, నాగిరెడ్డి, నరసయ్య, రాజన్న, జల, ముత్యంతో పాటు రాయికల్ మల్లాపూర్ మండలాలు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# డంప్ యార్డ్‌ను ఎత్తివేయిస్తా

**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎంపీ బండి సంజయ్ కుమార్**

**- రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించుకున్న ఎంపి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్‌లోని బైపాస్ రోడ్డు సమీపంలోని రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంవద్దనున్న డంప్ యార్డ్ ను ఇరత ప్రాంతాలకు తరలించేందుకు క్రుషి చేస్తానని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బండి సంజయ్ కుమార్ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ డంప్ యార్డ్ ను ఎత్తివేయాలని కోరుతూ వినతి పత్రం అందించింది. ఈ ఆలయానికి నిత్యం గౌడ కులస్తులు అత్యధికంగా వస్తుంటారని, డంప్ యార్డ్ ఉండటంతో దుర్వాసన వెలువడుతోందని భక్తులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలకు శ్వాస కోశ వ్యాధులు కూడా తలెత్తుతున్నాయని వాపోయారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ త్వరలోనే డంప్ యార్డ్ ను తరలించేందుకు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం షెడ్డు ఏర్పాటు చేసేందుకు సహకారం అందించాలని దేవాలయ కమిటీ కోరడంతో ఎంపీ లాడ్స్ నుండి రూ.10 లక్షల నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు...





# అగ్ని ప్రమాదం.. భారీ ఆస్తి నష్టం..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పట్టణ నడిబొడ్డున జెండా కూడలిలోని షాపింగ్ కాంప్లెక్స్ లో అగ్ని ప్రమాదం సంభవించగా ఒక మొబైల్ షాప్ పూజా సామాగ్రి దుకాణం పూర్తిగా దగ్ధమవుగా మరో రెండు దుకాణాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. సకాలంలో స్పందించిన అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది సుమారు మూడు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం సంభవించినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. సుమారు 60 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు. సంఘటనా స్థలాన్ని సీఐ కృష్ణ, ఎస్సై లక్ష్మణ్ రావు తదితరులు పరిశీలించారు.

# డిజిటల్ ప్రచార రథాల (వ్యాన్)ను ప్రారంభించిన ఎంపీ బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రచార రథాలు డిజిటల్ వ్యాన్ ల ను శుక్రవారం కరీంనగర్ లోని మహాశక్తి ఆలయ ప్రాంతంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ప్రచార వాహనాలకుప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో చేసిన అభివృద్ధి, సాధించిన ప్రగతి విజయాలు ప్రతి గ్రామానికి, ప్రజలందరికీ తెలియజేయాలనేఉద్దేశంతో డిజిటల్ వ్యాన్లను పార్టీ ఏర్పాటు చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వ పనితీరును , అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడానికి డిజిటల్ వ్యాన్లు తగిన ప్రచారం నిర్వహిస్తాయన్నారు. దేశ ప్రజలంతా మోడీ ప్రభుత్వం పై విశ్వాసంతో ఉన్నారని, ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ పక్క అని , గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం మోడీ ఉండాలని దేశ ప్రజలు బలంగా కోరుకుంటున్నారన్నారు. ప్రజా తహిత యాత్రకు అనూహ్య స్పందన లభిస్తుందని, ప్రజలంతా బిజెపికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని , కరీంనగర్ పార్లమెంట్ గడ్డపై మరో మారు కాషాయ జెండా ఎగురుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి.జిల్లా అధ్యక్షులుగంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, కార్పొరేటర్ బండ సుమా రమణారెడ్డి, దండు కొమురయ్య, విజయ్ , బల్వీర్ సింగ్, గజే రమేష్, ఎన్నం ప్రకాష్, లడ్డు ముందడ తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించకుంటే మహా ధర్నాకు సిద్ధం

**- సిరిసిల్ల నేతన్నలకు ప్రభుత్వ బకాయిలపై వినోద్ కుమార్ అల్టిమేటం. - ఈనెల 14 లోగా చెల్లించకుంటే 15న మహా ధర్నా**

**- సిరిసిల్ల నేత కార్మికులకు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వాలని డిమాండ్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల నేత కార్మికులకు ప్రభుత్వం చెల్లించాల్సిన 200 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేశారు శుక్రవారం సిరిసిల్లలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 లోగా కార్మికులకు బకాయిలు చెల్లించకుంటే 15న వేలాదిమంది నేతన్నలతో మహా ధర్నా చేపడతా మని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నేత కార్మికులకు 3400ల కోట్ల ప్రభుత్వ ఆర్డర్లు ఇవ్వడం ద్వారా సిరిసిల్ల పవర్లూమ్ కార్మికుల స్థితిగతులను మార్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వకుండా ప్రభుత్వం సిరిసిల్ల నేత కార్మికుల పొట్టకొట్టొద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ లో నేత కార్మికులు ఒకప్పుడు బ్రతుకు దెరువు కోసం షోలాపూర్ సూరత్, భీవండి, వంటి ప్రాంతాలకు వలస వెళ్లి బ్రతికే వారని, కానీ తెలంగాణా రాష్ట్రం ఏర్పాటయ్యాక సిరిసిల్ల నేతన్నల బ్రతుకులు మార్చాలనే లక్ష్యంతో గత పదేళ్ళలో కేసీఆర్ సర్కారు చేనేత కార్మికులకు ఆర్డర్లు ఇచ్చి ఆదుకున్నదని పేర్కొన్నారు. సిరిసిల్ల నేత కార్మికులు బాగా దొబ్బితిన్నారని కాంగ్రెస్ నేత కేకే. మహేందర్ రెడ్డి మాట్లాడటం పద్ధతి కాదన్న వినోద్ కుమార్, కేకే. మహేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి దగ్గరకు వెళ్లి నేత కార్మికుల బకాయిలు విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. నేత కార్మికులు శ్రమకోర్చి కష్టపడి బట్టలు తయారు చేస్తే గత పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు చేసిందని, ఇప్పుడు బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్ ఆర్డర్లను రద్దు చేస్తామని కేకే మహేందర్ రెడ్డి మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల కార్మిక వర్గానికి ఎందుకు ఆర్డర్ ఇవ్వడం లేదని వినోద్ కుమార్ అన్నారు. నేత కార్మికులు బిల్లులు చెల్లించాలని చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును అడిగితే కేకే మహేందర్ రెడ్డిని తీసుకు రమ్మనడం ఏంటని, రాజకీయానికి ,బిల్లుల చెల్లింపులకు ఎం సంబం ధమని ప్రశ్నించారు. సిరిసిల్ల నేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలు ఆర్డర్ ఇస్తుందన్న ఆశ ఉందని ,లేకుంటే ధర్నా చేపట్టి, రేవంత్ రెడ్డి సర్కారు కార్మిక వ్యతిరేక ప్రభుత్వం అని తెలంగాణ ప్రజలకు చాటి చెప్పుతామన్నారు .కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో జగిత్యాల, నారాయణపేట,భువనగిరి లలో పవర్ లూం క్లస్టర్లు ఏర్పాటు చేసి 90శాతం సబ్సిడీ ఇస్తామని ప్రకటించారన్న వినోద్ కుమార్ సిరిసిల్ల నేత కార్మికులకు ఉన్న ఆర్డర్లు ఇస్తాలేరు,బిల్లును చెల్లించడం లేదని ఇంకా మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఏం నెరవేరుస్తారని ఎద్దేవా చేశారు.



ఈనెల 14 తేదీ వరకు నేత కార్మికులకు బకాయి ఉన్న 200కోట్లు విడుదల చేయాలని,లేకుంటే ఈనెల 15 తేదీన వేలాది మంది నేత కార్మికులతో మహాధర్నా చేయడం జరుగుతుందన్నారు. ఈ ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, మాజీ టెక్స్ టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జగిత్యాల జడ్పీ వైస్ చైర్మన్ హారిచరన్ రావు, సెస్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు పూర్ణచందర్, సత్య, తంగళ్లపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, సీనియర్ నాయకులు చీటీ నర్సింహారావు, శ్రీనివాస్, బొల్లి రామ్మోహన్, అగ్గి రాములు, కుంబాల మల్లారెడ్డి, రాజు నాయక్, సత్యనాయక్, జక్కుల నాగరాజు యాదవ్, దూలం సంపత్, సాయికృష్ణ, సికిందర్, ప్రభాకర్,వేణు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాలు

**- శివ నామస్మరణతో మార్మోగిన సోమన్న గుట్ట - ప్రత్యేక పూజలు జరిపిన ఎమ్మెల్యే డా. సంజయ్**

**సూర్య మల్లాపూర్**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. కోరిక కోర్కెలు తీర్చే మండలం కేంద్రంలోని కనక సోమేశ్వర స్వామి జాతర మహొూత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పార్కింగ్, రథోత్సవం లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిఐఎస్ ఫ్ తో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసారు. మెట్‌పల్లి డిఎస్పి ఉమామహేశ్వర్ సందర్శించి





జాతర ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమ త్తంగా ఉండాలని సిఐ పి. నవీన్, మల్లాపూర్ ఎస్సై పబ్బా కిరణ్ కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ లను తగు సూచనలు చేసారు. తెల్లవారుజాము నుండే భక్తులు అధికసంఖ్యలో పోటెత్తడంతో భక్తజన శివ నామస్మరణలతో సోమన్న గుట్ట మార్మోగింది. కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పాల్గొని భక్తుల సౌకర్యం కోసమై గుట్ట క్రింద హైమస్ లైట్లు ప్రారంభించారు. సోమన్న ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. వీరి వెంట మండల నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**సూర్య, వీణవంక:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వీణవంక మండల కేంద్రంలోని ఆధునిక గ్రామదర్శిని కార్యాలయంలో యుప్ టీవీ, టూరిటో మహిళా ఉద్యోగులు కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఉద్యోగులు మాట్లాడుతూ యుప్ టీవీ అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి మహిళలు అన్ని రంగాలలో భాగస్వామ్యులుగా ఉండాలనే ఉద్దేశంతో మహిళా సాధికారతను సాధించడంలో భాగంగా ఆధునిక గ్రామదర్శిని స్థాపించి మహిళలకు కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం, బాలికలకి అనేక మందికి స్కాలర్ షిప్ ఇచ్చి ఆర్థిక ప్రోత్సాహం అందించడం, అనేక రకాల సామాజిక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి అవకాశాలు సృష్టించి నిజమైన మహిళా సాధికారతను గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళలందరికీ సాధికారత, మహిళల అభ్యున్నతి లక్ష్యంగా, ఆర్థిక స్వాలంబనకు పాడి ఉదయనందన్ రెడ్డి తన వంతుగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుప్ టీవీ, టూరిటో మహిళ ఉద్యోగులు, ఆధునిక గ్రామదర్శి మేనేజర్ మంతెన శ్రీధర్ పాల్గొన్నారు.

## పరమ శివుని చల్లని చూపుతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, వీణవంక**



పరమశివుని చల్లని చూపుతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వీణవంక మండల కేంద్రంతో పాటు నర్సింగాపూర్, ఘన్ముకుల, రెడ్డిపల్లి, చల్లూరు ఆయా గ్రామాలలోని దేవాలయాలను సందర్శించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు పరమశివుని ఆశీర్వాదం, ఆశీస్సులతో సుఖ సంతోషాలతో, పాడిపంటలతో ఉండాలని ఆ పరమశివున్ని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మేకల ఎల్లారెడ్డి, సాహెబ్ హుస్సేన్, పంజాల సతీష్ గౌడ్, పత్తి సమ్మిరెడ్డి, మాదాసి సునీల్, శ్రీపతి రెడ్డి, అడిగోప్పల సంపత్, నల్ల కొండాల్ రెడ్డి, రజాక్, కొమురయ్య, గట్టయ్య, శ్రీనివాస్, చిట్టి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహిళల ఛాంపియన్ షిప్ పోటీలకు వైష్ణవి ఎంపిక

**సూర్య, హుజురాబాద్ రూరల్:**



హుజురాబాద్ మండలం రాజాపల్లికి చెందిన శనిగరపు వైష్ణవి సీనియర్ మహిళల జాతీయ హాకీ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ శ్రీనివాస్ తెలిపారు. గత నెల 25న మహబుబ్ నగర్ జిల్లా వనపర్తి లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో గోల్ కీపర్ గా చక్కగా రాణించిందని అన్నారు. ఈనెల 13 నుంచి 23 వరకు పూణేలో నిర్వహించనున్న సీనియర్ ఉమెన్ నేషనల్ ఛాంపియన్ పోటీలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హాకీ క్లబ్ నాయకులు సర్దార్ రవీందర్ సింగ్, సర్దార్ సురేందర్ సింగ్, బండ శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, గనిశెట్టి ఉమామహేశ్వర్లు అభినందించారు.

## శివయ్య దీవెనలతో ప్రజలు చల్లగా ఉండాలి

**- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, జమ్మికుంట రూరల్**

శివయ్య దీవెనలతో ప్రజలు చల్లగా ఉండాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పేర్కొన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ శివాలయాలలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ బాబు ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శివయ్య చల్లని చూపు దీవెనలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా శివుని వేడుకున్నామని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఆ శివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, మంచి వర్షాలు కురవాలని, పాడిపంటలతో రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల సాంబశివ రెడ్డి, ఎగ్గెటి సదానందం, ఎగ్గెటి రమేష్, మ్యాకమల్ల అశోక్ పాల్గొన్నారు.



## ఉత్తమ ఆర్టీసీ ఉద్యోగిగా చంద్ర శేఖర్

**- ఆర్టీసీ ఎండి సజ్జనార్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి దాసరి చంద్రశేఖర్ ఉత్తమ ఉద్యోగిగా ఎండీ సజ్జనార్ చేతుల మీదుగా హైదరాబాద్‌లో అవార్డును అందుకున్నారు. ఇటీవల ముగిసిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో ఉత్తమ సేవలను అందించినందుకు గాను ఆర్టీసీ సెక్యూరిటీ విభాగంలో జగిత్యాల జిల్లాకు చెందిన దాసరి చంద్రశేఖర్‌కు ఈ అవార్డు దక్కింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి కానిస్టేబుల్ రమణ, హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేకర్‌లకు అవార్డు దక్కింది. అవార్డుతో రూ. 2వేల రివార్డును అందించారు. చంద్రశేఖర్ సజ్జనార్ చేతుల మీదుగా అవార్డు తీసుకోగా, ఆర్టీసీ డిపో మేనేజర్, ఇతర అధికారులు అభినందించారు.

## పలు అభివృద్ధి పరులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయరమణారావు..

**సూర్య పెద్దపల్లి/ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్డు నిర్మాణం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శుక్రవారం ఎమ్మెల్యే విజయ రమణారావు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. మండలంలోని నరసాపూర్ నారా యణ పల్లి, ముప్పిరి తోట, లాలాపల్లి, బురాహాన్ మియాపేట గ్రామాలలో పలు అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణాల కోసం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎలిగేడు మండల కేంద్రంలో నా నేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన నా నేస్తం సేవా భవనం, ఉచిత డ్రైవింగ్ శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము చదువుకున్న మండలానికి మంచి చేయాలని ఉద్దేశంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నా నేస్తం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం ద్వారా ట్రస్టుకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళా దినోత్సవ సందర్భంగా ట్రస్ట్ మహిళా సభ్యులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, ట్రస్టు అధ్యక్షులు, సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ సేవాదళ్‌అధ్యక్షులు గా ఎమ్ ఏ సలీంనియామకం

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్‌అధ్యక్షుడిగాపట్టణానికి చెందిన ఎం ఏ సలీమ్ ను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ఎమ్ ఏ సలీం మాట్లాడుతూ తనయమాకనికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కృష్ణరావు కి ఉత్తర తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ ఇంచార్జి డాక్టర్ నీల కంటేశ్వర్ రావు కి ,అందె మారుతి,కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ బెజ్జరపు భూమాచారి ,కోటగిరి వెంకటస్వామి ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నయీమ్ 21వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రిజ్వాన్ పాషా20 వార్డ్ ఇంచార్జి లక్ష్మీనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు.

**సూర్య,రాయికల్**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. రాయికల్ పట్టణంతో పాటు, మండలంలోని కొత్తపేట రామాజీపేట, అల్లిపూర్, ఇటిక్యాల, మైతాపూర్, కిస్టంపేట్ తదితర గ్రామాల్లో భక్తుల శివనామ స్మరణ మధ్య మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి.రాయికల్ పట్టణంలోని శివాలయంలో, గుడి కోట చెన్న కేశవనాథాలయం,భక్త మార్కండేయ ఆలయం, మండలంలోని కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయం ,రామాజిపేట్ లోని శివాలయంలో,అల్లిపూర్ లోని అంగడి రాజరాజేశ్వర దేవాలయంలో, కిష్టంపేట శివాలయం, కుమ్మరి పెల్లి శివాలయంలో శివపార్వతుల కళ్యాణం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మేళ తాళాల నడుమ కన్నుల పండుగగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం నుండే ఆలయాలలో భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో ఆయా ఆలయాల పాలకమండలి సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్లు, అక్రమ నిర్మాణాలపై సీపీకి, కలెక్టర్ కు ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో పలు ప్రాంతాల్లో అక్రమ వెంచర్లు వేసిన, అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ కు, జిల్లా కలెక్టర్ కు హుజురాబాద్ మున్సిపల్ పాలకవర్గం ఫిర్యాదు చేసింది. గురువారం హుజురాబాద్ మున్సిపల్ ప్రత్యేక సమావేశం జరిగిన సందర్భంగా ఈ అంశాన్ని పాలకవర్గం చర్చించి ఫిర్యాదు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు కమిషనర్ కు, కలెక్టర్ కు ఫిర్యాదు ను పంపించారు.

## బి.ఆర్.పి.ఎస్.వై జిల్లా అధ్యక్షులుగా రేవంత్

**సూర్య, హుజురాబాద్**



బీసీ రాజకీయ పోరాట సమితి యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా పంజాల రేవంత్ ని నియమించినట్లు సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తెలిపారు. బీసీల రాజకీయ అధికారం కోసం, బీసీ నాయకత్వాన్ని పెంపొందించేందుకు ఈ సమితి నిరంతరం పని చేస్తుందని అన్నారు. బీసీలు ఐక్యత పెంచేందుకు, తద్వారా బీసీల శక్తి తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.పి.ఎస్.వై నాయకులు చిలకమరి శ్రీనివాస్, మహేష్, అజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఆశ వర్కర్ పారిశుద్ధ కార్మికులకు ఘనసన్మానం

**సూర్య -కోరుట్ల**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ ల ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్వాడి, ఆశా వర్కర్స్, మహిళా పారిశుద్ధ్య కార్మికుల ను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి సన్మానించారు. ఈకార్యక్రమంలో పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత, అంగన్వాడీలు తిరుమల, హిమగిరి ,దండవేని రాజమణి, ఆశా వర్కర్ అన్నపూర్ణ ,బైరి రేణుక, రాగుల రేవతి, మ్యాకల నర్సయ్య, ఎంబెరి సత్యనారాయణ, చిన్న విశ్వనాథం ,పేట భాస్కర్, శంభోజి మధు , గడ్డం మల్లేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ సెక్యూరిటీ మరియు సైబర్ హైజీన్ అంశాలపై అవగాహన సదస్సు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 %ః% ఏపీఏ ఏరియా అధికారులకు, ఉద్యోగులకు శుక్రవారం సెంటినరీ కాలనీ లోని సి.ఎస్.సి.ఓ.ఎ. క్లబ్ నందు సింగరేణి కార్పొరేట్ హెచ్.ఆర్.డి. విభాగం వారి ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ మరియు సైబర్ హైజీన్ అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సును ఆర్జీ-3 ఏరియా జిఎం నరేంద్ర సుధాకరరావు, ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు హాజరై ప్రారంభించారు. దీనిలో భాగంగా ఐటీ విభాగం డిజిఎం ఎం.శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సైబర్ సెక్యూరిటీ, సైబర్ హైజీన్ అంశాలపై చక్కని అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఉన్నటువంటి సాంకేతిక యుగంలో ప్రతి ఒక్కరూ వీటి గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. రోజు రోజుకు అందుబాటులోకి



వస్తున్న సాంకేతికతతో పాటు అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రతి రోజు సైబర్ నేరస్థుల చేతిలో అమాయక ప్రజలు మోసానికి గురవుతున్నారని, దీనికి కారణం వారికి సరైన అవగాహన లేకపోవడమే అన్నారు. ప్రతి ఒక్కరు కూడా కంపెనీ విలువైన విషయాలు గాని లేదా వారి యొక్క నగదు సంబంధించి పర్సనల్ డేటా ను అత్యంత గోప్యంగా ఉంచాలని సూచించారు. కంపెనిలో సైబర్ సెక్యూరిటీ మరియు సైబర్ హైజీన్ అమలు పరచడం ద్వారా కంపెనీ యొక్క బిజినెస్ పెరుగుతుందని, విలువైన సమాచారాన్ని గోప్యంగా ఉంచవచ్చని, తద్వారా కంపెనీకి మంచి పేరు వస్తుందని అన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సింగరేణి సంస్థ కూడా సైబర్ సెక్యూరిటీ మరియు సైబర్ హైజీన్ పట్ల ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు పాలపర్తి ఎలీషా, సీతారామం, ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్. వెంకట రమణ, ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ అధికారి ఎన్.రమేష్, ఐఈడీ డీజీఎం కాళెపు చంద్రశేఖర్, ఫారెస్ట్ డీజీఎం బానోత్ కర్ణ నాయక్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఐ.టి.అధికారిని ఆర్.రాజేశ్వరి లతో పాటు వివిధ గనుల విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తు గడువు పొడిగింపు...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందించే ఉచిత గ్రూప్ శిక్షణ కొరకు దరఖాస్తు గడువు మార్చి 12 వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్ శుక్రవారం తెలిపారు. కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్లో శిక్షణ కోసం డిగ్రీ అర్హత కలిగిన ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు నేరుగా వచ్చి మార్చి 12లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షలకు మించరాదని, దరఖాస్తుతో పాటు ఎస్.ఎస్.ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, లేటెస్ట్ కుల, ఆదాయ ధృవపత్రాలు ఆధార్ కార్డ్, ఫొటోలతో దరఖాస్తు చేయాలని, అభ్యర్థుల ఎంపిక రిజర్వేషన్, డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ :0878 - 2268686 లో, బీ.సి. స్టడీ సర్కిల్ నూతన భవనం,కరీంనగర్ కార్యాలయ ఆఫీసు వెళల్లో సంప్రదించాలని, మార్చి 9, 10 వ తేదీలలో సెలవు దినాలలో సైతం దరఖాస్తులు తీసుకోబడతాయని తెలిపారు.



## వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పారిశ్రామిక ప్రాంత ంలో శుక్రవారం మహాశివ రాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరి సిపో యాయి. ఆలయాల్లో పరమశివుడిని కొలుస్తూ ప్రత్యేక పూజలు రుద్రాబి, షేకాలు చేశారు. ఇక్కడి జనగామ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, పవర్ హౌస్ కాలనీ శివాలయం, శ్రీ కోదండ రామాలయం లోని శివాలయంలో వేకువ జాము నుంచే భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆయా ఆలయాల్లో స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఆ పరమశివుడి అనుగ్రహంతో రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, సుభిక్షంగా జీవించాలని ఆ దేవదేవున్ని కోరుకున్నట్లు తెలిపారు. రామగుండం కు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పరమేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.



## ఉచిత అంబులెన్సు వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య గన్నేరువరం**

నియోజకవర్గం గన్నేరువరం మండలం గుండ్లపల్లి స్టేజ్ వద్ద జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి తన కొమ్మెర రవీందర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్సు వాహనాన్ని మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభి ంచినారు.

## ఐమాక్స్ లైట్ల ను ప్రారంభించిన ఎంపీటీసీ

**సూర్య, వీణవంక**

ఎంపీటీసీ ఫండ్స్ కింద విడుదలైన మూడు లక్షల వ్యయంతో ఐమాక్స్ లైట్లను శుక్రవారం రాత్రి వల్భాపూర్ గ్రామ ఎంపీటీసీ జీడీ దేవేందర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ నిధుల కింద మంజూరు అయినటువంటి ఐమాక్స్ లైట్లను ప్రారంభించడం సంతోషకరమని ఆయన తెలిపారు. ఈ లైట్లతో నలుమూలల వెలుగు వ్యాపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి తిరుపతి రెడ్డి, క్యాప్ శీను, నేల సంపత్, ఐలయ్య, జీడి తిరుపతి, అందే కుమార్, నలుబాల మధు, జీడి కొమురయ్య, రామ్ మోహన్, దేవరాజ్, బుర్ర సమ్మయ్య, అందే అఖిల్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..

**- పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు..**

**సూర్య పెద్దపల్లి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. వివిధ రంగాలలో సేవలందిస్తున్న మహిళను సన్మానించారు.ఈ సారి లింగ సమానత్వంతో పాటు ప్రతి చోట మహిళల తో కూడిన సమ్మిళిత ప్రపంచాన్ని సృష్టించడాన్ని అనే ప్రచార థీమ్‌ని ఎంచుకొని మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. పెద్దపెల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని లాలాపల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొన్నారు. మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా మణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మహిళల సంక్షేమ%శీ% కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంథని శ్రీ బిక్షేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలోని శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయంలో మహాశి వరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మహావాది విజయకుమార్, శివ, శ్రీరామ్ బట్ల శ్రీనివాస్ మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో శ్రీధర్ బాబు విఘ్నేశ్వరుని దర్శించుకొని లింగ రూపంలో ఉన్న శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ బిక్షేశ్వర స్వామికి వేద పండితులు కాచె లింగన్న, ఆలయ పూజారి పల్లి సంజీవు స్వామివారికి శ్రీధర్ బాబుతో అభిషేకం చేయించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తొట్ల తిరుపతి యాదవ్, ఐలి ప్రసాద్, పెంటరి రాజు, పెంద్రు సురేష్ రెడ్డి, పేరవేన లింగయ్య యాదవ్, శశి భూషణ్ కాచే, చొప్పకట్ల హనుమంతరావు, లైసెట్టి రాజు, మహిళా నాయకురాలు పెంద్రు రమాదేవి, శ్రీరామ్ బట్ల సంతోషిని, మారుపాక నిహారిక, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో పనిచేసే పలువురు పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం బదిలీ చేసింది. పన్నూర్ గ్రామ కార్యదర్శిగా పనిచేస్తున్న పూరెల్లి ఆకాష్ ను సుందిళ్ల గ్రామానికి, సుందిళ్ల గ్రామ కార్యదర్శి గా పనిచేస్తున్న డి.సరిత ను పన్నూర్ గ్రామానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వివేక్

**సూర్య ఓదెల**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఓదెల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి పుణ్యక్షేత్రాన్ని మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కుటుంబ సమేతంగా శు క్రవారం రోజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, పాలకవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికి వివేక్ కు సన్మానం చేసి స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. అనంతరం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సోనియా గాంధీ కృషితో 'కాక 'కలలుగన్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందని పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో అభివృద్ధి కోసం తనవంతు కృషి చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ నెల 12 న జరిగే ఉద్యమకారుల కృతజ్ఞత సభకు రావాలని వివేక్ వెంకటస్వామి కి ఆహ్వాన పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య యాదవ్ తో పాటు చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, పాలకవర్గ సభ్యులు, నాయకులు అల్లం సతీష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఈరవేన శంకర్, గాజుల శివశంకర్, పచ్చిమట్ల శ్రీనివాస్, ఆసరి ఎర్రయ్య, సతీష్ గౌడ్, గడ్డం బన్నీ, అట్టపెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర / కరీంనగర్ ప్రతినిధి**



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గంగాధర మండలం కొండన్న పల్లి సహస్ర లింగేశ్వర ఆలయం, కోట్ల నరసింహులపల్లి సోమనాథేశ్వర ఆలయంలో స్వామివారిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసినారు.ఆలయాల వద్ద ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు స్వాగతం పలికి, సాదరంగా ఆహ్వానించినారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేసినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా పండుగలు నిలుస్తాయని, మన సంస్కృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలోమజ్జిగ వితరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాముల శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం కరీంనగర్ పాత బజార్ శివాలయం వద్ద భక్తులకు మజ్జిగ వితరణ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర, నాయకులు తోట అనిల్, అజ్జు, స్థానిక యూత్ సభ్యులు , యువకులు పాల్గొన్నారు.



# ప్రజాల సమస్యలు పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు...

## - జెడ్పీ సమావేశం వాయిదా వెనుక అంతర్యం ఏంటి. - జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్

**సూర్య చిగురు మామిడి...**



ప్రజా సమస్యలను టిఆర్ఎస్ నాయకులు పట్టించుకోవడంలేదని చిగురు మామిడి జడ్పిటిసి జడ్పీ ఫ్లోర్ లీడర్ రవీందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం 45 నిమిషాలకే బిఆర్ఎస్ జెడ్పిటిసిలు వాకౌట్ చేయడం, అర్ధాంతరంగా సమావేశం వాయిదా వేయడం వెనుక అంత్యర్యం ఏమిటో జిల్లా ప్రజలకు జవాబివ్వాలని జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ బిఆర్ఎస్ నేతలను డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ జెడ్పిటిసి సభ్యులు జెడ్పి సమావేశాన్ని అర్ధాంతరంగా వాయిదా వేయాలని, ముందస్తుగా కూడబలుక్కొని వ్యూహాత్మకంగా వ్యవహరించారని ఆరోపించారు. సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికి మేడిగడ్డకు మరమ్మత్తులు చేయాలని సభ్యుల కోరిక మేరకు ఏకగ్రీవ తీర్మానం చేయడం, తీర్మానించిన కొద్ది సేపటికి మేడిగడ్డకు మరమ్మతులు చేపట్టనందుకు నిరసనగా నినాదాలు చేస్తూ వాకౌవుట్ చేయడంలో ఆంతర్యం ఏమిటో చెప్పాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ కోసం కేటీఆర్ సన్నాహక సమావేశానికి హాజరయ్యేందుకు ఉద్యేశ పూర్వకంగానే వాకౌట్ చేశారని దుయ్య బట్టారు. బిఆర్ఎస్ పార్టీ జెడ్పిటిసి సభ్యులకు పార్టీ మీటింగ్ పై ఉన్న శ్రద్ధ, ప్రజా సమస్యలను పరిష్కరించడములో లేకపోవడం శోచనీయ మన్నారు. వివిధ శాఖల అధికారులతో 29 శాఖలపై ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా జిల్లా ప్రజలకు రాబోయే వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా తగు నివారణ చర్యలు తీసుకోవాల్సిన భాద్యత ఉందన్నారు. మెడిగడ్డకు జిల్లా పరిషత్ సమావేశానికి సంబంధమే లేదని, ఇప్పటికే ప్రభుత్వం చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటి నిపుణుల కమిటీ వేసిందనే విషయాన్ని గౌరవ సభ్యులు తెల్సుకోవాలన్నారు. గతములో ఎప్పుడు కూడా జడ్పీ సమావేశాలు సజావుగా జరిగింది లేదని, బిఆర్ఎస్ సభ్యులు ఇప్పటికైనా ప్రజా సమస్యల పరిష్కార దిశగా ఆలోచించాలని హితవు పలికారు. త్రాగునీటి సమస్యపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జడ్పీ చైర్ పర్సన్ ను కోరారు. ఈ పత్రికా సమావేశములో జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, బిసీ సెల్ మండల అధ్యక్షుడు పొన్నం సంపత్, మాజీ ఎంపిటీసీ చీల లక్ష్మారెడ్డి, నాయకులు ఆనంద్, పోటు మల్లారెడ్డి, కవ్వంపల్లి సంజీవ్, కాటం సంపత్ రెడ్డి, సంజీవరెడ్డి, దుడ్డెల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# శివనామస్మరణతో మారుమోగిన శైవ క్షేత్రాలు...

**- ఆలయాలకు పోటెత్తిన భక్తులు..**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్దపెల్లి జిల్లాలోని శైవ ఆలయాలు శివనామస్మరణంతో మారుమోగాయి. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా వేడుకలను జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఓం నమశ్శివాయ.. శంభో శంకర.. హర హర మహాదేవ.. అంటూ భక్తి పరవశంతో భక్తులు చేసిన శివనామ స్మరణాలతో ఆలయాలు మారుమోగాయి. శివోహం శివోహం అంటూ స్మరించుకుంటూ ఆ పరమశివుడిని దర్శించుకునేందుకు పోటీ పడ్డారు. భక్తులతో ఆలయాలు సందడిగా కనిపించాయి. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం నాలుగు గంటల నుంచి భక్తులు ఆలయాల వద్దకు బారుల తీరారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి పట్టణంలోని శివాలయంలో ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలకుర్తి మండలంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికి అధికారులకు పలు సూచనలు చేశారు. గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి మహాశివరాత్రిని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉపవాస దీక్షలలో పాల్గొన్నారు. శివ భక్తుల జాగరణ, ఉపవాస దీక్షల సందర్భంగా శివాలయాల్లో రాత్రివేళ సంస్కృతిక ప్రదర్శనలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.

# ఐటిఐ లో నేషనల్ అప్రెంటిషిప్ మేళా

**- ప్రిన్సిపాల్ ఏ.నరసింహాచారి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మార్చి 11న ఐటిఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నా మని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపాల్ ఏ.నరసింహ చారి తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ ఆధ్వర్యంలో మార్చి 11న సోమవారం ఉదయం 9-30 గంటలకు పెద్దపెల్లిలోని ప్రభుత్వ ఐటిఐ నందు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నామని, ఈ మేళాకు హైదరాబాద్, కరీంనగర్ నుండి పలు కంపెనీలు హాజరవుతున్నాయని తెలిపారు. ఐటిఐ పాసైన అభ్యర్థులు, పాస్ అయి అప్రెంటిస్ షిప్ రాని అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల అభ్యర్థులు www.apprenticeshipindia.gov.in అనే వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని సరియైన ధృవపత్రాలతో (ఎస్.ఎస్.సి , ఐ.టి.ఐ., బయోడేటా, ఆధార్ కార్డ్ , రెండు ఫోటోలు, బ్యాంక్ అకౌంట్) పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐలో మార్చి 11న హాజరు కావాలని ప్రిన్సిపల్ తెలిపారు.

# పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం.

**సూర్య జగిత్యాల టౌన్**



తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో జిల్లాలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన బోబ్బాటి కరుణ,ఏ.విజయ లక్ష్మి, హేమలత, ప్రభావతి,తదితర18 మంది కేంద్ర,రాష్ట్ర పెన్షనర్స్ మహిళలను తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కృష్ణా రెడ్డి చేతుల మీదుగా సన్మానించారు ,అవార్డులు అందజేశారు.మహిళల హక్కులు,భాద్యతలు అంశంపై కృష్ణా రెడ్డి,పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై హరి ఆశోక్ కుమార్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, ఉపాధ్యక్షులు వెలుముల ప్రకాష్ రావు, ఎం.డి.యకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావ్, కె.సత్యనారాయణ, నాయకులు దిండిగాల విట్టల్, వనమాల సత్యనారాయణ,ఉప్పుగళ్ల మురళీధర్,దేవేందర్ రావు,ఎం.డి. యూసూఫ్,ఎక్బాల్,కొక్కు నారాయణ, దేవేందర్ రావు,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్,ధర్మపురి అధ్యక్షుడు కె.గంగాధర్,కేంద్ర పెన్షనర్స్ ప్రతినిధి సూర్యనారాయణ, విద్యుత్ పెన్షనర్స్ ప్రతినిధి లక్ష్మీ పతి,ఆర్టీసీ పెన్షనర్స్ ప్రతినిధి కస్తూరి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ సేవాదళ్అధ్యక్షులు గా ఎమ్ ఏ సలీంనియామకం

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్అధ్యక్షుడిగాపట్టణానికి చెందిన ఎం ఏ సలీమ్ ను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ఎమ్ ఏ సలీం మాట్లాడుతూ తనయమాకనికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కృష్ణరావు కి ఉత్తర తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ ఇంచార్జి డాక్టర్ నీల కంటేశ్వర్ రావు కి ,అందె మారుతి,కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ బెజ్జరపు భూమాచారి ,కోటగిరి వెంకటస్వామి ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నయీమ్ 21వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రిజ్వాన్ పాషా20 వార్డ్ ఇంచార్జి లక్ష్మీనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు.





# పర్మిట్ రూములో దుర్వాసన

## ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని కాలనీవాసన ఆవేదన

**సూర్య శంకరపట్నం**

మండల కేంద్రంలో మద్యం విక్రయ దుకాణంలో పర్మిట్ రూముల నుంచి మద్యం ప్రియుల మూత్రం విసర్జన వల్ల విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.ఈ దుర్వాసన వల్ల కొద్దిరోజుల నుంచి చుట్టుపక్కల ఉన్న ఇండ్లలోకి వాసన వెదజల్లి పిల్లలు పెద్దలు అనారోగ్యాల పాలవుతున్నామని. ప్రభుత్వ ఆదాయం వస్తుంది కానీ ప్రజల ఆరోగ్యాల పాలు అవుతున్నారు. పొద్దంతా పనికి వెళ్లి రాత్రివేళ పడుకునే సమయంలో విపరీతంగా వెదజల్లుతున్న ఈ వాసన వల్లే ఆరోగ్యలు క్షీణిస్తున్నాయి కాలనీవాసులు తెలుపుతున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నంత అధికారులు స్పందించి ఈ వైన్ షాపును వేరే చోటుకి మార్చాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బీఎస్పీ పార్టీని వీడిన మాజీ జెడ్పిటిసి ఈర్ల కొమరయ్య

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీని వీడి బీఎస్పీ పార్టీలో చేరిన పెద్దపల్లి మాజీ జెడ్పిటిసి ఈర్ల కొమురయ్య శుక్రవారం ఆ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. బహుజన రాజ్యం బీఎస్పీ పార్టీతోనే సాధ్యమని నమ్మి పార్టీలో చేరానని బీఎస్పీ పార్టీ సిద్ధాంతాలను నాయకులు తుంగలో తొక్కి ప్రవర్తిస్తున్న తీరు నచ్చక బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తానని అన్నారు.

# శివస్మరణతో మోగిన గ్రామాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని వివిధ గ్రామాలలోని శివాలయం లో, రామాలయంలో, హనుమాన్ దేవాలయంలో, కన్యకా పరమేశ్వరి ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివస్మరణతో దేవాలయాలు మోగాయి. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ప్రభాతభేరి నగర సంకీర్తన, సుప్రభాతం, వేదపఠనం, శివస్తుతి, శివనామ సంకీర్తన, అభిషేకం, అర్చన హారతి, మండపాదారణలు, బిల్వార్చన, సహస్రనామ పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు.

**సూర్య,రాయికల్**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. రాయికల్ పట్టణంతో పాటు, మండలంలోని కొత్తపేట రామా జీపేట, అల్లిపూర్, ఇటిక్యాల, మైతాపూర్, కిష్టంపేట్ తదితర గ్రామా ల్లో భక్తుల శివనామ స్మరణ మధ్య మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి.రాయికల్ పట్టణంలోని శివాల యంలో, గుడి కోట చెన్న కేశవనాథాలయం,భక్త మార్కండేయ ఆలయం, మండలంలోని కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయం ,రామాజిపేట్ లోని శివాలయంలో,అల్లిపూర్ లోని అంగడి రాజరాజేశ్వర దేవాలయంలో, కిష్టంపేట శివాలయం, కుమ్మరి పెల్లి శివాలయంలో శివపార్వతుల కళ్యాణం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మేళ తాళాల నడుమ కన్నుల పండుగగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం నుండే ఆలయాలలో భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో ఆయా ఆలయాల పాలకమండలి సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలె త్తకుండా ఏర్పాట్లు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్లు, అక్రమ నిర్మాణాలపై సీపీకి, కలెక్టర్ కు ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో పలు ప్రాంతాల్లో అక్రమ వెంచర్లు వేసిన, అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ కు, జిల్లా కలెక్టర్ కు హుజురాబాద్ మున్సిపల్ పాలకవర్గం ఫిర్యాదు చేసింది. గురువారం హుజురాబాద్ మున్సిపల్ ప్రత్యేక సమావేశం జరిగిన సందర్భంగా ఈ అంశాన్ని పాలకవర్గం చర్చించి ఫిర్యాదు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు కమిషనర్ కు, కలెక్టర్ కు ఫిర్యాదు ను పంపించారు.